


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ ఘన **సత్కారం.**





Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 204 పేజీలు - 08 వెల - 05/- మంగళవారం 21-07-2026


# ఆగస్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం.




- ఉత్తరాంధ్రకు ఇది మణిహారంగా నిలుస్తుందన్న సీఎం చంద్రబాబు
- ఎయిర్‌పోర్ట్‌తో పాటు పలు విద్యా, నైపుణ్య కేంద్రాలకు శ్రీకారం
- భూములిచ్చిన రైతులకు గౌరవంగా ఉచిత విమాన ప్రయాణ సౌకర్యం
- ప్రారంభోత్సవ వేడుకపై పది రోజుల పాటు విస్తృత ప్రచారానికి ఆదేశం

**ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ భోగాపురంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ఆగస్టు 1వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు మణిహారంగా నిలుస్తుందని, దీని ప్రారంభోత్సవాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా, అత్యంత వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.**

ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా ఉత్తరాంధ్ర సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఘన స్వాగతం పలకాలని సీఎం సూచించారు. థింసా, సవర, కొమ్ము కోయ వంటి గిరిజన సంప్రదాయ నృత్య రూపాలతో ఆయనకు స్వాగతం పలకాలని తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ విమానాశ్రయ పాసింజర్ టెర్మినల్ భవనాన్ని ప్రారంభించడంతో పాటు, జీఎంఆర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఏవియేషన్ హబ్-యూనివర్సిటీ, జీఎంఆర్-మాన్సాస్ ఎడ్యుసిటీలకు కూడా శ్రీకారం చుట్టనున్నారని అధికారులు వివరించారు. ఈ విమానాశ్రయం కేవలం ప్రయాణానికే కాకుండా, ఒక కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా మారి ప్రపంచవ్యాప్త కనెక్టివిటీని అందిస్తుందని, తద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఒక "గేమ్ ఛేంజర్" అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన రైతులు, యజమానులను గౌరవించేలా వారికి ఒకసారి ఉచిత విమాన ప్రయాణ అవకాశం కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించడం విశేషం. ప్రారంభోత్సవం సందర్భంగా భారీ

మిగతాది 2లో



## రూ.11 లక్షల ఇంటిపై రూ.5 లక్షల

# ప్రభుత్వ సబ్సిడీ

- 16 నియోజకవర్గాల్లో 7,680 ఇళ్ల నిర్మాణం.
- జూలై 21 నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు.
- మీసేవ, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు.

హైదరాబాద్ హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు లోపలి ప్రాంతంలోని 'క్యూర్' పరిధిలో తెలంగాణ హౌసింగ్ బోర్డ్ నేతృత్వంలో అల్పాదాయ వర్గాల కోసం ఎల్ఐజీ గృహ సముదాయాలు నిర్మాణం చేస్తున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి 480 చొప్పున మొత్తం 7,680 ఇందిరమ్మ ఇండ్లను బహుళ అంతస్తుల్లో (టవర్లు) నిర్మించి ఇస్తారు. వీటిలో ఆసక్తి వ్యక్తీకరణను చూసాక, త్వరలో మరో 8 నియోజకవర్గాల్లో కూడా ఈ పథకం అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సహచర

మిగతాది 2లో

## విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు...



- నీట్ లీక్‌పై విపక్షాల నిరసనలతో ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- తీవ్ర గందరగోళం నడుమ ఉభయ సభలు రోజంతటికి వాయిదా
- నీట్ అంశాన్ని ప్రస్తావించకుండా మాట్లాడిన ప్రధాని మోదీ
- విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ పార్లమెంట్ వద్ద ఆందోళనలు

మిగతాది 2లో

# విద్యార్థులపై లాఠీచార్జ్...



2లో

- పరీక్షల్లో అక్రమాలపై ఢిల్లీలో విద్యార్థుల భారీ నిరసన
- పార్లమెంట్ వైపు వెళుతున్న ఆందోళనకారులపై పోలీసుల లాఠీచార్జ్
- విద్యార్థులపై దాడి అప్రజాస్వామికమని రాహుల్ గాంధీ తీవ్ర విమర్శ
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని నిరసనకారుల డిమాండ్

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన

# రైతుల కోసం

## రక్తం ఇవ్వడానికైనా సిద్ధం: కేటీఆర్

- కన్నెపల్లి మోటార్లను ఆన్ చేయని సీఎం రేవంత్‌రెడ్డి
- సంక్షోభంలో సేద్యం రైతుల కోసం రక్తం?ఇవ్వడానికైనా సిద్ధం : కేటీఆర్
- బీఆర్ఎస్‌లో చేరిన బాన్సువాడ ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్



హైదరాబాద్ కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలవుతుంటే కన్నెపల్లి పంపుహౌస్ మోటార్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీలో ఉంటే ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలో పడుకుందని విమర్శించారు.

మిగతాది 2లో



## నీట్ వివాదంపై కేంద్రమంత్రి

# నడ్డాతో భేటీ

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ...
- నిరసనకారులపై లాఠీ-ఛార్జ్
- సమస్యను అంతర్గతంగా చర్చిస్తానని నడ్డా హామీ
- డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టీకరణ

మిగతాది 2లో

# పదో తరగతి ఫెయిల్..

## గ్రేస్ మార్కులతో పాసయ్యా: మంత్రి

విద్యావ్యవస్థలో లోకేశ్ విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని ప్రశంస




- చదువుతో పేదరికాన్ని జయించవచ్చన్న మంత్రి నారాయణ
- పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో పైకొచ్చానని వెల్లడి
- నెల్లూరులో ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల ప్రదానం

చదువుతో పేదరికాన్ని జయించవచ్చని, కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో జరిగిన 'షైనింగ్ స్టార్ అవార్డ్స్ - 2026' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ తన జీవితంలోని ఆసక్తికర విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు.

మిగతాది 2లో

# కాక్రోచ్ పార్టీ 'చలో పార్లమెంట్'తో ఢిల్లీలో ఉద్రిక్తత.. లాఠీచార్జ్




2

- కాక్రోచ్ జనతా పార్టీ 'చలో పార్లమెంట్'లో ఉద్రిక్తత
- జంతర్‌మంతర్‌కు చేరిన 8 వేల మంది నిరసనకారులు
- ర్యాలీపై పోలీసుల నిషేధం
- స్వల్ప లాఠీచార్జ్, మెట్రో స్టేషన్ల మూసివేత

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజున ఢిల్లీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 'చలో పార్లమెంట్' పిలుపుతో కాక్రోచ్ జనతా పార్టీ

# తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్'



- సకల సౌకర్యాలతో త్వరలో అందుబాటులోకి 500 కొత్త వాహనాలు
- ఏటా సుమారు 2.75 లక్షల మంది బాలింతలకు ప్రయోజనం

అమరావతి, జూలై 20:-లి రాష్ట్రంలో మాతా--శిశు సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం... గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన రవాణా సేవల్ని అందించేందుకు కొత్తగా

మిగతాది 2లో

# విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు...

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. నీట్-యూజీ పేపర్ లీక్ కుంభకోణంపై తక్షణమే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో, తొలిరోజే ఉభయ సభలు రోజంతటికీ వాయిదా పడ్డాయి. ఈ సమావేశాలు ఆగస్టు 13 వరకు జరగనుండగా, మొత్తం 19 పనిదినాలు ఉన్నాయి.
ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా దివంగత సభ్యులకు నివాళులర్పించి, సభ గౌరవాన్ని కాపాడాలని సభ్యులను కోరారు. కానీ, ప్రతిపక్ష సభ్యులు నీట్ వివాదం, విద్యార్థుల ఆత్మహత్యలపై నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో స్పీకర్ మొదట సభను మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత కూడా గందరగోళం కొనసాగడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే తరహా దృశ్యాలు



కనిపించాయి.
సమావేశాలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడుతూ.. స్కైరూట్ రాకెట్ ప్రయోగం, హైడ్రోజన్ రైలు వంటి విజయాలను ప్రస్తావిస్తూ దేశ యువతను ప్రశంసించారు. అయితే, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన నీట్ వివాదంపై ఆయన ఏమీ మాట్లాడలేదు.
మరోవైపు, నీట్ లీక్‌లకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ (కాక్‌రోచ్ జనతా పార్టీ) ఆధ్వర్యంలో జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు ర్యాలీ చేపట్టారు. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ పరిసరాల్లో ఢిల్లీ పోలీసులు, ఆర్‌ఏఎఫ్ బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు విధించారు. ఈ సమావేశాల్లో హోం మంత్రి అమిత్ షా 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు'ను ప్రవేశపెట్టనున్నారు.

# రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధం: కేటీఆర్

రాష్ట్రంలో కరువు పరిస్థితులను ఎదుర్కోవడంలో



కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీలో ఉంటే ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలో పడుకుందని విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాన్సువాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఒక 'చిచోరా'అని విమర్శించారు. ఆయనకు రైతులకు నీళ్లివ్వడం తెలియదనీ, ఢిల్లీకి మూటలు పంపడమే తెలుసని అన్నారు. ఎల్‌నినో వస్తుందని శాస్త్రవేత్తలు ఆర్నెల్ల ముందే హెచ్చరించినా ప్రభుత్వం స్పందించలేదని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు సమావేశాలు పెడితే ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరత, విద్యుత్ సమస్యలు, ధాన్యం కొనుగోలు ఇబ్బందులు, సాగునీటి కొరత వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా తాము సిద్ధమని ప్రకటించారు. 70 వేల ఉద్యోగాల భర్తీపై తన సవాల్‌ను స్వీకరించే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా?అని ప్రశ్నించారు. 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు రుజువు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండాను ఎగరేసి పోచారం శ్రీనివాస్ రెడ్డిని విశ్వసించి గెలిపించారనీ, ఆయన ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోయారని అన్నారు. గాచారం బాగాలేకనే పోచారం వేరే దానికి పోయిండన్నారు. రానున్న ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడించడమే బీఆర్ఎస్ కార్యకర్తల లక్ష్యంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా రైతులకు నీళ్లు అందించే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని వృథాగా సముద్రంలోకి వదులుతోందని ఆరోపించారు. "ఇక్కడ నీళ్లు లేవంటారు. కానీ అదే నీళ్లు కిందకు వెళ్లి ఆంధ్రప్రదేశ్‌లో మోటార్లు నడుస్తున్నాయి. వరంగల్‌లో దేవాదుల, ఖమ్మంలో సీతారామ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. అక్కడ నీళ్లు ఉంటే ఇక్కడ ఎందుకు లేవు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రాణాలైనా ఇస్తామనీ, రైతుల కోసం రక్తం ఇవ్వడానికైనా సిద్ధమనీ, పంటలను ఎండబెట్టే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. మోరిల్ శ్రీనివాస్ బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్దన్, హనుమంత్ షిండే, జీవన్ రెడ్డి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ?

# ఆగస్టు 1న భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవం...

గౌరవించేలా వారికి ఒకసారి ఉచిత విమాన ప్రయాణ అవకాశం కల్పించాలని సీఎం అధికారులను ఆదేశించడం విశేషం. ప్రారంభోత్సవం సందర్భంగా




భారీ బహిరంగ సభను నిర్వహించాలని, సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు, ప్రత్యేక పార్కింగ్ స్లాట్లు, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. హాజరయ్యే వారి కోసం అల్పాహారం, భోజనం, తాగునీటి సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు.
ఈ చారిత్రాత్మక ఘట్టంపై జూలై 21 నుంచి 31 వరకు పది రోజుల పాటు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రలోని ప్రతి ఇంటికీ ఈ వేడుక స్ఫూర్తి చేరేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ స్వయంగా ప్రమోట్ చేస్తున్న అరకు కాఫీ బ్రాండింగ్‌కు కూడా ఈ కార్యక్రమాన్ని వేదికగా మలచాలని చంద్రబాబు సూచించారు.
ఈ కార్యక్రమాల్లో ఉత్తరాంధ్రకు చెందిన ప్రజాప్రతినిధులంతా భాగస్వాములు కావాలని ఆదేశించారు.
ఈ సమీక్షా సమావేశంలో హోం మంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, సివిల్ ఏవియేషన్ అధికారులు, జీఎంఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.
గిరిజన సమస్యలపై త్వరలో చర్చలు.. జీవో 3పై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష
గిరిజన హక్కులకు తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని, వారి సమస్యలపై చర్చించేందుకు త్వరలోనే గిరిజన సంఘాలతో సమావేశం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో గిరిజన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గిరిజనులకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నెంబర్ 3ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని విమర్శించారు. "2000 సంవత్సరంలో మేం తెచ్చిన ఈ జీవోను కాపాడటంలో గత ప్రభుత్వం విఫలమైంది. ఇప్పుడు దీని ప్రయోజనాలను గిరిజనులకు తిరిగి అందించేందుకు ఉన్న అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నాం. సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి ఎలా న్యాయం చేయాలనే దానిపై కసరత్తు చేస్తున్నాం" అని ఆయన వివరించారు. ఈ ప్రక్రియలో గిరిజన సంఘాలను భాగస్వాములను చేయాలని, వారి సూచనలు కూడా తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. సమీక్షలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాను జోన్ 1లోకి, పోలవరం జిల్లాను జోన్ 2లోకి మార్చాలని ఆదేశాలు జారీ చేశారు. బాక్సైట్ విషయంలో గిరిజనులు ఆందోళన చెందవద్దని, వారి హక్కులకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోదని హామీ ఇచ్చారు. 1/70 చట్టం అమలుపై కూడా ఎటువంటి అనుమానాలు అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.11 లక్షల ఇంటిపై రూ.5 లక్షల ప్రభుత్వ సబ్సిడీ

పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ తదితరులతో కలిసి క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమ ప్రకటన చేసి బ్రోచర్, మీసేవ, వాట్సాప్ దరఖాస్తులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అల్పాదాయవర్గాల వారికి ఎక్కడి వారికి అక్కడే గృహ వసతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో లబ్ధిదారులకు ఇంటి స్థలం ఉచితంగా ఇస్తామన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం మొత్తం రూ.11 లక్షలు కాగా, దానిలో రూ.5లక్షలు ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందనీ, మిగిలిన రూ.6 లక్షల్ని నాలుగు వాయిదాల్లో లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరును ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సహేతుకంగా వివరించిన నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందని కొండా నాగరాజుకు మంత్రులు రూ.లక్ష నగదు బహుమతిని అందజేసి, సత్కరించారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు అద్దంకి దయాకర్, శాసనసభ్యులు దానం నాగేందర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్ , ప్రకాష్ గౌడ్, శ్రీగణేష్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహినుద్దీన్, జుల్ఫీకర్ అలీ, జాఫర్ హుస్సేన్, ముబీన్, హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, కలెక్టర్ ప్రియాంక ఆల తదితరులు పాల్గొన్నారు.
ఎల్ఐజీ వివరాలిలా...
జులై 21 నుంచి ఆగస్టు 10 వరకు మీసేవా కేంద్రాలు, వాట్సాప్ (ఫోన్ నెంబర్ -- 8096958096), వెబ్‌సైట్ ఎవవంవఝ్.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. -- దరఖాస్తు రుసుం రూ.100, ఈఎమ్‌డీ/టోకెన్ అడ్వాన్స్‌గా రూ.10వేలు చెల్లించాలి. ఇల్లు కేటాయింపబడితే లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ.6 లక్షల్లో ఈఎమ్‌డీ రూ.10వేలు మినహాయిస్తారు. మిగిలిన రూ.5,90,000 నాలుగు వాయిదాల్లో చెల్లించాలి. ఇల్లు కేటాయించబడకపోతే రూ.10వేలు తిరిగి లబ్ధిదారులకు వాపస్ ఇస్తారు.
దరఖాస్తు సమయంలోనే ఇన్‌కం, కులం, రెసిడెన్స్ వంటి సర్టిఫికెట్లు సమర్పించక్కర్లేదు. ఇల్లు కేటాయింపు జరిగితే అప్పుడు ఇవ్వాల్సి ఉంటుంది.
పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ఇండ్ల నిర్మాణాలు చేపడతారు. ఫ్లాట్ విస్తీర్ణం 528 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ స్థలాన్ని మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేస్తారు. పదేండ్ల నుంచి అదే ప్రాంతంలో నివసిస్తున్నట్టు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలి. ఇంటి కేటాయింపు జరిగాక పదేండ్ల వరకు అమ్ముకొనే హక్కు ఉండదు. ఇతర ఆర్థిక అవసరాల కోసం ఇంటి కాగితాలు బ్యాంకుల్లో, ఇతర ఆర్థిక సంస్థల్లో తనఖా పెటుకోవచ్చు. ఇండ్ల మంజూరులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ ఉంటుంది. లబ్ధిదారుని కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6 లక్షల లోపు ఉండాలి. దరఖాస్తుదారుని పేరిట క్యూర్ పరిధిలో స్థలం గానీ, స్వంత ఇల్లుకానీ ఉండకూడదు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారు. ఎక్కువ దరఖాస్తులు వస్తే బహిరంగ లాటరీ ద్వారా ఇళ్లు మంజూరు చేస్తారు. ఎల్ఐజీలో ప్రతిపాదించిన 525 చదరపు అడుగుల ఫ్లాట్ లో ఒక బెడ్ రూమ్, హాల్, కిచెన్, వాష్ ఏరియా, బాత్‌రూం ఉంటాయి. తూర్పు, పడమర ముఖాల్లో ఇండ్ల నిర్మాణం ఉంటుంది. ఇండ్ల నిర్మాణాలు చేపట్టే నియోజకవర్గాలు అసెంబ్లీ నియోజకవర్గం ఇండ్ల నిర్మాణ ప్రాంతం

## కాక్రోచ్ పార్టీ 'చలో పార్లమెంట్'తో ఢిల్లీలో

# ఉద్రిక్తత.. లాఠీచార్జ్

చేపట్టిన నిరసనకు వేలాది మంది తరలివచ్చారు. జంతర్‌మంతర్ పరిసరాల్లో భారీగా పోలీసులు మోహరించారు. ర్యాలీకి అనుమతి నిరాకరించినప్పటికీ నిరసనకారులు ముందుకు సాగేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల అంచనా ప్రకారం జంతర్‌మంతర్ వద్ద సుమారు 8 వేల మంది నిరసనకారులు గుమిగూడారు. కీలక రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. అల్లర్ల నియంత్రణకు ప్రత్యేక వాహనాలను కూడా రంగంలోకి దించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. ర్యాలీకి ఎలాంటి అనుమతి ఇవ్వలేదని ముందుగానే ప్రకటించారు. పార్లమెంట్ వైపు కదిలేందుకు నిరసనకారులు ప్రయత్నించడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. భద్రతా కారణాల దృష్ట్యా ఢిల్లీలోని ఐదు మెట్రో స్టేషన్లను తాత్కాలికంగా మూసివేశారు. నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు కూడా అమలు చేస్తున్నారు. సోనమ్ వాంగ్‌చుక్ భార్య గీతాంజలి ఆంగ్మో నేటి నిరసనల్లో పాల్గొన్నారు. ఆందోళన శాంతియుతంగా కొనసాగించాలని, విద్యా వ్యవస్థ సమస్యలపైనే దృష్టి నిలపాలని నిరసనకారులకు ఆమె పిలుపునిచ్చారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్‌తో పాటు విద్యా వ్యవస్థలో జరిగిన అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ నెలకుపైగా జంతర్‌మంతర్‌లో ఆందోళన కొనసాగిస్తోంది. పార్లమెంట్ సమావేశాల ప్రారంభ రోజున చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమంతో ఈ నిరసన మరింత ఉద్ధృతమైంది.

## పదో తరగతి ఫెయిల్..

# గ్రేస్ మార్కులతో పాసయ్యా: మంత్రి

తాను పదో తరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయినట్లు వెల్లడించారు. ఆ వైఫల్యమే తనలో పట్టుదలను పెంచిందని, మూడేళ్ల డిగ్రీలో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని గుర్తుచేసుకున్నారు. కష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు.చదువు పూర్తయ్యాక వీఆర్సీలో రూ.40 జీతానికి పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేశానని, ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం వచ్చినా రాజీనామా చేసి, ట్యూషన్లు చెబుతూ కష్టపడి ఈ స్థాయికి వచ్చానని వివరించారు. యువనేత నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మంత్రి కొనియాడారు. ఈ మార్పులను, అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# నీట్ వివాదంపై కేంద్రమంత్రి నడ్డాతో భేటీ

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు. సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

# తల్లీ--బిడ్డ ఎక్స్‌ప్రెస్'

నవజాత శిశువులకు మరింత నాణ్యమైన, సురక్షితమైన రవాణా సేవల్ని అందించేందుకు కొత్తగా 'తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తెస్తోంది. ఈ వాహనాలను సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం కోసం సిద్ధం చేసిన వాహనాల రూపకల్పన, భద్రతా ప్రమాణాలు, తల్లి--శిశువులకు కల్పించిన ప్రత్యేక సౌకర్యాలు, వాహనాలపై రూపొందించిన బ్రాండింగ్ నమూనాలను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు ఈ సేవలపై స్పష్టమైన అవగాహన కలిగేలా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బ్రాండింగ్ డిజైన్లకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. లిఅందుబాటులోకి 500 వాహనాలులి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన బాలింతలు, వారి నవజాత శిశువులు, సహాయకులను ఉచితంగా వారి ఇళ్లకు చేర్చడంతో పాటు అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో బాధపడే గర్భిణులకు వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు వచ్చే గర్భిణులకు ఈ వాహనాలతో రవాణా సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక ాఖఎ/వీఖఎ వాహనాలను వినియోగించనున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 2.75 లక్షల మంది బాలింతలు ఈ సేవల ద్వారా ప్రయోజనం పొందనున్నారు. లిరియల్ టైమ్ పర్యవేక్షణకు జీపీఎస్ వ్యవస్థలి వాహనాల్లో తల్లీ--శిశువుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా సౌకర్యాలను కల్పించారు. వెనుక సీట్లలో సీటు బెల్టులు, బాలింతలు సులభంగా ఎక్కేందుకు ఫుట్‌రెస్ట్, ఎయిర్ కండిషనింగ్, ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి వాహనంలో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణకు అవకాశం కల్పించారు. వాహనాల పరిశీలన సందర్భంగా అధికారులు కార్యక్రమం అమలు విధానం, వాహనాల నిర్వహణ, రాష్ట్రవ్యాప్తంగా సేవల విస్తరణపై ముఖ్యమంత్రికి వివరించారు. వాహనాలపై అధికారిక స్టిక్కరింగ్ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వీటి సేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి వీరపాండ్యన్, ఆ శాఖ ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ (చీఎవీ) అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జ్... స్పందించిన రాహుల్ గాంధీ

పరీక్షల్లో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ ముట్టడికి యత్నించిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడాన్ని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అప్రజాస్వామికమని, భారతీయ సంప్రదాయానికి విరుద్ధమని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తరుణంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు ఢిల్లీ వేదికగా నిరసన చేపట్టారు. నీట్ వంటి పోటీ పరీక్షల్లో వరుసగా చోటుచేసుకుంటున్న పేపర్ లీకేజీలు, ఇతర అక్రమాలపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు.

## చింతలముని నగర్ భూ సమస్యకు మోక్షం: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి లబ్ధిదారుల ఘన సత్కారం




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్ 35వ వార్డు పరిధిలోని చింతలముని నగర్‌లో ఏళ్ల తరబడిగా నలుగుతున్న భూ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. పాణ్యం శాసనసభ్యురాలు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ సమస్య కొలిక్కి వచ్చింది. దీంతో ఈ ప్రాంతానికి చెందిన దాదాపు 500 కుటుంబాలకు లబ్ధి చేకూరింది.
తమ దశాబ్దాల కల నెరవేరడంతో హర్షం వ్యక్తం చేస్తూ.. లబ్ధిదారులు సోమవారం పాణ్యం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరు చరిత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పట్టుబట్టి పరిష్కరించినందుకు ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు రవి ప్రకాశ్ రెడ్డి, రాములమ్మ, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్వీ రామకృష్ణ, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఎస్. ఫిరోజ్, టైలర్ నాగరాజు, మురళి గౌడ్, చింతలముని నగర్ స్థానికులు మరియు కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ద్వారా 'పి.జి.ఆర్.ఎస్' పై స్పందన తెలియజేయండి: కలెక్టర్ డా. ఏ. సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=గా) పై ప్రజలు తమ అమూల్యమైన అభిప్రాయాలను, ఫీడ్‌బ్యాక్‌ను తెలియజేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక క్యూఆర్ (ఱ=) కోడ్‌ను రూపొందించిందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ.. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలకు వచ్చే ప్రజలు ఈ క్యూఆర్ కోడ్ ద్వారా తమ స్పందనను తెలియజేయాలని పిలుపునిచ్చారు.






ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థను మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించడంతో పాటు పౌరుల సంతృప్తిని మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు: ప్రముఖ ప్రాంతాల్లో ప్రదర్శన: జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద క్యూఆర్ కోడ్‌ను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి.
కౌంటర్ల వద్ద ఏర్పాటు: ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యేలా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్ల వద్ద కంటికి కనిపించే పరిమాణంలో దీనిని ముద్రించి ఉంచాలి. మొబైల్ ద్వారా స్కాన్: పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, నిరభ్యంతరంగా తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని కలెక్టర్ డా. ఏ. సిరి స్పష్టం చేశారు.

## గణేష్ నగర్‌లో వీధిదీపాలు వేయాలి: మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ వినతి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరపాలక సంస్థ (ఖజీజ) 19వ వార్డు పరిధిలోని గణేష్ నగర్, శుద్ధ వాగు లైను రోడ్డు ప్రాంతాల్లో వెలగని వీధిదీపాలను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ కల్లూరు అర్బన్-2 మండలాధ్యక్షుడు ఉలిందకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి కొట్ట చెన్నయ్య మాట్లాడుతూ.. వార్డు పరిధిలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయం, ఆంజనేయస్వామి గుడి పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా వీధిదీపాలు వెలగకపోవడంతో రోడ్లన్నీ చీకటిమయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో దారి తెలియక స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర భయాందోళనల మధ్య రాకపోకలు సాగిస్తున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ గారు తక్షణమే స్పందించి, విద్యుత్ విభాగం సిబ్బందిని ఆదేశించి యుద్ధప్రాతిపదికన కొత్త వీధిదీపాలను ఏర్పాటు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దుర్గ స్వామి, సీనియర్ నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ ఘన సత్కారం.

**● 227 మంది మెరిట్ విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు. ● కష్టపడి చదివితే విజయమే సొంతం. విద్యార్థులకు మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ పిలుపు. ● ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి. మెరిట్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచన. ● ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం... షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రి. ● రూ.20 వేల నగదు ప్రోత్సాహకం, గోల్డ్ మెడల్‌తో 227 మంది విద్యార్థులకు ఘన సన్మానం.**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలుస్తారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణం చాబోలు రోడ్డులోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాలులో, 2025–26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ – 2026" జిల్లా స్థాయి ప్రధానోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండీ. ఫరూక్ మాట్లాడుతూ ప్రతిభకు ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా ఉండదని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థిని ప్రభుత్వం సమానంగా గౌరవిస్తోందన్నారు. అందిస్తున్న నగదు ప్రోత్సాహకాన్ని విద్యార్థులు తమ ఉన్నత విద్య కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని, తల్లిదండ్రుల త్యాగాలను ఎప్పటికీ మరవకూడదన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యా నాణ్యత పెంపు వంటి అనేక సంస్కరణలను అమలు చేస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో 16,347 మంది ఉపాధ్యాయులను డీఎస్సీ ద్వారా నియమించడం విద్యారంగానికి బలాన్నిచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పరీక్షలకు తాను ముందు ఇచ్చిన హామీ మేరకు అత్యధిక మార్కులు సాధించిన ఓ విద్యార్థినికి మూడు గ్రాముల బంగారు కమ్మలు అందజేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, హెచ్ఆర్‌డీ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు ప్రతిభను ప్రోత్సహించేందుకు "షైనింగ్ స్టార్స్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత విద్యల్లో మరింత రాణించి దేశాభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా వారి అభిరుచులు, సామర్థ్యాలకు అనుగుణంగా ఉన్నత విద్యను ఎంచుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే సబ్జెక్టుపై లోతైన అవగాహన, విశ్లేషణాత్మక అధ్యయనం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల మౌలిక మధ్యాహ్న భోజన పథకం, పేద విద్యార్థులకు సదుపాయాల బలోపేతం, 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' కిట్లు, 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం', ఉపాధ్యాయులకు ఆధునిక శిక్షణ, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ వివరించారు. ఈ నెల 24వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ (పి టి ఎం)లో తల్లిదండ్రులంతా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.
గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ "షైనింగ్ స్టార్స్" అవార్డు కేవలం నగదు ప్రోత్సాహకం మాత్రమే కాదని, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, ఉన్నత లక్ష్యాల సాధనకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమమని అన్నారు. అవార్డులు అందుకున్న వారిలో బాలికలు అధిక సంఖ్యలో ఉండడం మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. విద్య కోసం తల్లిదండ్రులు చేసే ప్రతి రూపాయి ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడిగా మారుతుందని, పదో తరగతి లేదా ఇంటర్మీడియట్‌తోనే చదువు ఆపకుండా ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.
అనంతరం జిల్లా స్థాయిలో ఎంపికైన పదో తరగతిలో 183 మంది, ఇంటర్మీడియట్‌లో 44 మంది సహా మొత్తం 227 మంది మెరిట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.20 వేల నగదు ప్రోత్సాహకం, ప్రశంసా పత్రం, గోల్డ్ మెడల్ లను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహాన్ని హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, డిప్యూటీ డీఈఓలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆర్ఎస్ రంగాపురం దళితవాడలోని సమస్యలను పరిశీలించిన రైతు బృందం

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి( జులై 20 ):- మండలంలోని ఆర్ఎస్.రంగాపురం గ్రామ దళిత వాడలో సామాజిక శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఏపి రైతు సంఘం మండల కమిటీ బృందం ఆదివారం సాయంత్రం పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంది. జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, మండల కార్యదర్శి పి.రామమోహన్, సిఐటీయు మండల కార్యదర్శి ఎస్.రహమతుల్లా నేతృత్వంలోని బృందం దళితవాడలోని మారెమ్మ గుడి వెనుక నుండి స్మశాన వాటికకు సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తించింది. ఆ దారి ఇరువైపులా రైతుల కల్లాలు ఉండటంతో వర్షం పడితే బురదమయంగా మారుతుందని, స్మశాన వాటిక విస్తీర్ణం తక్కువగా ఉండి కంప చెట్లతో నిండిపోయిందని తెలిపారు. గ్రామంలోని నామం దార్లలో మరణించిన వారి అంత్యక్రియలు కూడా ఇక్కడే నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారెమ్మ గుడి నుండి వెళ్లే రోడ్డు ప్రక్కన అతి తక్కువ ఎత్తులో కరెంట్ ట్రాన్స్ఫార్మర్ ఉండటం, దానికి అనుసంధానంగా ఉన్న స్తంభానికి ఫీజు క్యారియర్ ప్రజల చేతికి అందేలా ఉండటం, భద్రతకు కంచె లేకపోవడం ప్రమాదాలకు ఆస్కారం కల్పిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు మరుగుదొడ్లు లేకపోవడం, కాలువల దెబ్బతిని మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుండటంతో దళిత ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నేతలు మాట్లాడుతూ, ఏళ్ల గడుస్తున్నా దళిత వాడల అభివృద్ధిపై పాలక ప్రభుత్వాలు కంటితుడుపు చర్యలు తప్ప మరొకటి చేయడం లేదని విమర్శించారు. పై సమస్యలపై ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.నాగరాజు, మదనగోపాల్, మద్దయ్య, మద్దిలేటిస్వామి, రంగస్వామి, బాలసుబ్బయ్య, బాలన్న, రామమద్దయ్య, తిమ్మయ్య, నితిన్ తదితరులు పాల్గొన్నారు.





## విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులుగా విష్ణు వర్ధన్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (పల్లె వెలుగు ):విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత అధ్యక్షులుగా నంద్యాల కు చెందిన యర్రం విష్ణువర్ధన్ రెడ్డి ని నియమించినట్లు అఖిల భారత ప్రధాన కార్యదర్శి బజరంగ్ లాల్ బాగ్డా ఢిల్లీ లో జరిగిన అఖిల భారత సమావేశాలలో ప్రకటన చేశారు.యర్రం విష్ణు వర్దన్ రెడ్డి గత 15 సంవత్సరాలుగా నగర అధ్యక్షులు , జిల్లా కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు మరియు ప్రాంత ఉపాధ్యక్షులుగా అనేక బాధ్యతలు నిర్వర్తించి కార్యకర్తలకు ప్రతి విషయంలో అండగా ఉంటూ అందరూ మెచ్చిన నాయకుడుగా పేరు



పొందారు.విజయవాడ లో హైందవ శంఖారావం పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కో కన్వీనర్ గా ఉంటూ ఆ సభను విజయవంతం చేయడంలో విశేషమైన పాత్ర పోషించారు.నంద్యాల వాసిగా నంద్యాల జిల్లా కేంద్రంలో దాతల సహాయంతో కార్యాలయం నిర్మాణం లో కూడా వారి కృషి ఎనలేనిది.ఈ సందర్భంగా విష్ణు వర్దన్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా హిందూ బంధువులు , కార్యకర్తలు , శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి.

- ప్రజా దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకూడదు.
- పిజిఆర్ఎస్ కు 370 ప్రజా దరఖాస్తులు.
- జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ప్రతి అర్జీని నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే నాణ్యతతో బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీఓపెన్ అర్జీలకు సంబంధించి 5,367 రీఓపెన్ కావడం జరిగిందని అందులో 5,328 పరిష్కారం కాగా ఇంకా 39 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా అధికారుల లాగిన్ లో ఎట్ టు వ్యూ అనే పెండింగ్ ఉండకూడదని పలుమార్లు ఆదేశించినప్పటికీ 563 అర్జీలు ఇంకా అధికారులు చూడాల్సి ఉందన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన రీఓపెన్ అర్జీలలో ఇంకా 2 పెండింగ్ లో ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 198 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 198 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 6, అడంగల్ సవరణలకు సంబంధించినవి 33, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 17, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 40, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్ కు సంబంధించినవి 46, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 45, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 11గా ఉన్నాయని జాయింట్ కలెక్టర్ వివరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) బనగానపల్లె మండలం, నందివర్గం గ్రామానికి చెందిన సుబ్బారాయుడుకు సర్వే నెం.325/3లో 0.68 సెంట్లు, 167/1లో 0.70 సెంట్లు, 205లో 2.19 సెంట్లు మొత్తం 3.57 ఎకరాల భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

2) జూపాడుబంగ్లా మండలానికి చెందిన చిన్న నాగేష్ తనకు వైకల్యం ఉన్నందున వైకల్య పెన్షన్ మంజూరు చేయగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు.

3) మహానంది మండలం, గోపవరం గ్రామానికి చెందిన కోల నాగలక్ష్మమ్మ తనకు గాజులపల్లె పొలిమేరలో సర్వే నెం.891-2బిలో 3 ఎకరాల పొలం కలదని, భూ సర్వేలో మాత్రం ఒక ఎకరా ఉందని రిపోర్ట్ ఇచ్చినారు, మిగతా రెండు ఎకరాల భూమిని కూడా సర్వే చేయించి సర్వే రిపోర్టు ఇప్పించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

# షైనింగ్ స్టార్స్ కు సన్మానం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20 : 2026 సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సోమవారం నంద్యాలలో సన్మానించి సత్కరించారు. ముఖ్య అతిథులుగా మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతులమీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి 20వేల రూపాయలతో పాటు, గోల్డ్ మెడల్ సర్టిఫికెట్లను అందజేశారు. బండి ఆత్మకూరు కు చెందిన పెద్ద పాటి సాత్విక 595 మార్కులు, షేక్ రోషిని బి 588 మార్కులు, అన్నెం తేజస్విని 586 మార్కులు, గనియాల్ల వంశీ 585 మార్కులు, అమృత్ కాల్ల షమీర్ 582 మార్కులు సాధించారు. షమీర్ ఈర్నపాడు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించగా, మిగతా నలుగురు బండి ఆత్మకూరులోని జ్యోతి ప్రైవేటు హై స్కూల్లో విద్యను అభ్యసించారు. వీరందరినీ షైనింగ్ స్టార్లుగా గుర్తించి సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యశోద, ఈర్నపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. వీరందరినీ ఉపాధ్యాయ వర్గం అభినందించింది.

# పేకాట స్థావరంపై కీసర పోలీసుల దాడి

**12 మంది అరెస్ట్.. రూ.16,900 నగదు, 19 పేకాట కట్టలు స్వాధీనం**



కీసర, జూలై 20 (పల్లె వెలుగు): మేడ్చల్-- మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ పోలీసులు పేకాట స్థావరంపై నిర్వహించిన ఆకస్మిక దాడిలో 12 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.16,900 నగదు, 19 పేకాట కట్టలు, 13 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్జీకే డబుల్ బెడ్రూమ్ ఫేజ్-1, బ్లాక్ నెం.1, ఐదో అంతస్తులోని గది నెం.501పై దాడి నిర్వహించారు. అక్కడ నగదు పందెంగా పెట్టి నిషేధిత పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఎం.జీ. బేగ్ పేకాట నిర్వహిస్తున్నట్లు, ఎం.డి. అమీరుద్దీన్ అతనికి సహకరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కీసర పోలీసులు వెల్లడించారు.

# మధుమణి ఉచిత చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సల శిబిరం ప్రారంభం.

- వారం రోజుల శిబిరంలో ఉచితంగా 50 లక్షల విలువ చేసే 100 ఆపరేషన్లు.
- వారం రోజులు ఉచిత ఓ పి డి సేవలు,ఉచిత మందుల పంపిణీ.
- పదిమందికి ఉచిత వినికిడి యంత్రాల పంపిణీ.









పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మధుమణి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో, డాక్టర్ మధుసూదనరావు తల్లిదండ్రులు చిత్తలూరి వెంకట శెట్టి, పుల్లమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి ఏటా నిర్వహించే 36 ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో ఘనంగా జరిగింది. మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ ల నిర్వహణలో,ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు, లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రావు,డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ వారం రోజులలో యభై లక్షల విలువ చేసే వందకు పైగా చెవి,ముక్కు,గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, వారం రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ వారం రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న చెవి ముక్కు గొంతు నిపుణులు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ మాట్లాడుతూ వరుసగా 35 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. వారి సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. పేదలకు ఖరీదైన ఉచిత శస్త్ర చికిత్సల సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన రావు నంద్యాలలో కోట్లాది రూపాయల విలువ చేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటుచేసి సాధారణ ప్రజానీకానికి అందుబాటులో వైద్యం అందించడం అభినందించ దగిన విషయమన్నారు. డాక్టర్ మధుసూదన రావు వైద్య సేవలు వైద్య రంగానికి గర్వకారణం అన్నారు. డాక్టర్ వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్ లు అత్యాధునిక వసతులతో కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు చేయడం రాయలసీమ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. పదిమందికి వినికిడి యంత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ,డాక్టర్ రోహిత్,ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి,డాక్టర్ మధుప్రీతి, డాక్టర్ వంశీ, మధుమణి కుటుంబ సభ్యులు ప్రణీత్,సింధూ, బొగ్గరపు నాగరాజు , చిత్తలూరి శేషఫణి, ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. మధుమణి ఆసుపత్రి తరుపున అతిధులను ఘనంగా సత్కరించారు.

# లింగాపురం వాసికి సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన బైరెడ్డి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన అంబటి సుంకిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన చెక్కును నందికొట్కూరు మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. అంబటి సుంకి రెడ్డి గత కొద్దికాలం క్రితం గుండె ఆపరేషన్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం అందించాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ శబరిని అభ్యర్థించినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు ఎంపీ శబరి 88,500 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును నందికొట్కూరులో మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంబటిరెడ్డి కుమారుడు కుమార్ రెడ్డికి అందజేసినట్లుగా తెలుస్తోంది.

# ఎర్రగుంట్లలో శక్తి యాప్ పై అవగాహన సదస్సు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20: బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నంద్యాల శక్తి టీం సిబ్బంది సోమవారం శక్తి యాప్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, ఏ ఎస్ పి సుస్మితా రామనాథన్ ఉత్తర్వుల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్లు ప్రసాద్,వెంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుల్ లక్ష్మీదేవి పాల్గొని సదస్సును నిర్వహించారు. శక్తి యాప్ నెంబర్ 7993485111 నెంబర్ను తెలిపి ఎక్కడైనా సైబర్ నేరం జరిగిన క్షణంలో 1930 కి ఫోన్ చేయాలని సూచించారు. వాట్సాప్ నందు ఫేక్ యాప్ లు, పెళ్లి పత్రికలు అనే యాప్పు వచ్చినప్పుడు వాటిని ఓపెన్ చేయరాదని పేర్కొన్నారు. ఎవరైనా వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ నెంబర్ అడిగితే చెప్పరాదని, ఓటిపి నంబర్ చెప్పడం వల్ల వాటి వల్ల జరిగే ఆర్థిక నష్టాలను గురించి వివరంగా విద్యార్థినిలకు వివరించారు. చిన్నపిల్లలపై నేరాలు, బాల్య వివాహాలు జరిగే నేపథ్యంలో 1098కి ఫోన్ చేయాలని కూడా సూచించారు. మైనర్ విద్యార్థినిలు ద్విచక్ర వాహనాలను నడపరాదని పేర్కొన్నారు. బాల్యవివాహాల గురించి, బాల్య వివాహాలు చేయటం వల్ల కలిగే అనర్థాలను వివరించడంతోపాటు స్త్రీలపై జరిగే అత్యాచారాల గురించి వివరించారు. అత్యాచారం జరిగిన పరిస్థితులలో ఏ నెంబర్ కు ఫోన్ చేయాలన్న విషయాన్ని గురించి వివరించడంతోపాటు వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను, శక్తి టీం యొక్క పనితీరును గురించి వివరించారు. విద్యార్థినిలు ఇంటికి వెళ్లిన తర్వాత తమ తల్లిదండ్రుల మొబైల్ నందు శక్తి యాప్పు డౌన్లోడ్ చేయించాలని చెబుతూ, అవగాహన సదస్సును నిర్వహించారు.

# నంద్యాల పోలీసులు అప్రమత్తత -- తప్పిపోయిన నాలుగేళ్ల చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించి తల్లికి అప్పగింపు..





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నిన్న రాత్రి సుమారు 7 గంటల సమయంలో నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్కు చెందిన నాలుగేళ్ల చిన్నారి ప్రణవి కనిపించడం లేదని, ఆమె తల్లి బి. కళ్యాణి రాత్రి 9 గంటలకు 112 కాల్ ద్వారా నంద్యాల తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నంద్యాల పోలీసులు అప్రమత్తమై వైఎస్సార్ నగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి సమయం కావడంతో ప్రతి వీధి, ప్రతి ఇంటి పరిసరాలు, అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పోలీసు అధికారి సునీల్ షోరాన్, ఐపీఎస్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. గాలింపు చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నంద్యాల సబ్ డివిజన్ ఎ ఎస్ పి సుస్మిత, ఐపీఎస్ ఆధ్వర్యంలో నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక గాలింపు నిర్వహించారు. ఈ క్రమంలో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించడంతో పాటు డ్రోన్ కెమెరాలు, స్పెషల్ పార్టీలు, డాగ్ స్క్వాడ్ను వినియోగించి వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న కాలువలు, పొలాలు తదితర ప్రాంతాలను జల్లెడ పట్టారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్ ప్రత్యేక ప్రత్యక్ష పర్యవేక్షణలో పోలీసుల నిరంతర శ్రమ ఫలితంగా ఈరోజు తెల్లవారుజాము సుమారు 6 గంటలకు వైఎస్సార్ నగర్ వెలుపల ఉన్న పొలాల్లో చిన్నారి ప్రణవిని సురక్షితంగా గుర్తించారు. అనంతరం చిన్నారిని ఆమె తల్లి బి. కళ్యాణికి క్షేమంగా అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్, ఐపీఎస్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 ద్వారా వెంటనే సమాచారం అందించడం వల్ల పోలీసులు వేగంగా స్పందించి చిన్నారిని సురక్షితంగా గుర్తించగలిగామని తెలిపారు. ప్రజలు ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత, రక్షణ కోసం నంద్యాల జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సేవలందిస్తారని పేర్కొన్నారు. ఈ గాలింపు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రజలకు సేవలు సులభంగా అందాలి

- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ
- ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 21 అర్జీలు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : నగరపాలక సేవలు ప్రజలకు సులభంగా అందేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కర్నూలు నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 21 ఫిర్యాదులను స్వీకరించిన అదనపు కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, కార్యదర్శి నాగరాజు, ఏసిపి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిగా సర్వేకు దిక్కే లేదు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20: భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి ఫిర్యాదులు వచ్చినప్పుడు సత్వరమే స్పందించి వాటి పరిష్కారం కొరకు కృషి చేయండి! అంటూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కొంత మంది సర్వేయర్లు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సమస్యలు పరిష్కారం కాక రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఏడాది కాలంగా తన భూమికి కొలతలు వేయాలని ఓ మహిళ ఏడాది కాలం నుండి ఆ గ్రామ సర్వేయర్ కు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ సర్వేయర్ స్పందించడం లేదని సోమవారం బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాసిల్దార్ పద్మావతమ్మకు ఫిర్యాదు చేశారు. గడివేముల మండలం పెసర వాయి గ్రామానికి చెందిన మహిళలకు బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామంలోని సర్వే నంబర్ 409 లో 5.65 భూమి ఉంది. రీ సర్వే సమయంలో తనకు ఉండాల్సిన 5.65 ఎకరాల భూమిలో 0.65 సెంట్ల భూమిని ఆన్ లైన్ రికార్డులో తక్కువగా నమోదు చేశారని సుభద్రమ్మ తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ కారణంగా తన భూహక్కులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఈ విషయంపై తాను ఏడాది నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే భూ రికార్డుల నిర్వహణలో అధికారుల పనితీరుపై సామాన్య రైతుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ -- నంద్యాల జిల్లా



ఈ నెల 18.07.2026 న డోన్ కు చెందిన బలిజ ఈశ్వరి (35) హత్య కేసులో ముద్దాయి ఆయన ఆమె భర్త షేక్ ఇంతియాజ్ భాష (38) ను ఈ రోజు 20.07.2026 మధ్యాహ్నం 02.30 గంటలకు డోన్ టౌన్ సీఐ గారు అరెస్ట్ చేశారు. విచారణలో హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్డు ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా కోర్టు వారు జ్యుడీషియల్ రిమాండ్ విధించినారు. ఈ కేసులో దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది.

# వసతులు లేక ప్రజల ఇబ్బందులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20 : బండి ఆత్మకూరు లోని జగనన్న కాలనీలో సరైన వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సరైన రోడ్ల సౌకర్యం లేదు మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయకపోవడం వల్ల చిన్న వర్షం పడితే చాలు రోడ్లన్నీ నీటిమయంగా బురద మయంగా మారిపోతున్నాయి. సోమవారం నాడు కురిసిన వర్షం కారణంగా కాలనీ అంతా బురదమయంగా మారిపోయింది. రోడ్లపై వర్షం నీటి నిలిచిపోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. కాలనీలో సరైన వసతులు కల్పించాలని అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ప్రాథమిక అవసరాలైన రోడ్లు డ్రైనేజీ వంటి నిర్మాణాలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని అన్నారు. అధికారులు విషయంలో స్పందించి కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# గడివేముల మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా




గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్‌ను ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దానాల రవికాంత్, సిహెచ్ ఖాశన్న సందర్శించి పాఠశాలలో అమలవుతున్న విద్యా, సంక్షేమ కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, పోషకాహార ప్రమాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం పాఠశాల తరగతి గదులు, హాస్టల్ గదులు, విద్యార్థుల వసతి సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి వాటి నిర్వహణను అభినందించారు.
కమిటీ సభ్యులు విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, హాస్టల్ సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, బోధన నాణ్యత గురించి వివరాలు తెలుసుకున్నారు.
అలాగే ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో సమావేశమై బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యాస పురోగతి, పరీక్షా ఫలితాలు, సహపాఠ్య కార్యక్రమాలపై చర్చించారు.
పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణం, ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల ప్రతిభను కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు.
విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషిని కొనియాడారు.
అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ నాయకత్వంలో విద్యా ప్రమాణాలు, పాఠశాల నిర్వహణ, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల నిర్వహణ ఆదర్శప్రాయంగా ఉన్నాయని పేర్కొంటూ ప్రిన్సిపాల్‌ను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంలో కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి అవసరమైన సూచనలు చేసి, విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా, వసతి సౌకర్యాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.
పాఠశాల సిబ్బంది కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలు శైలజ, మరియు స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు..

# నదుల కాలుష్యాన్ని అరికడదాం : కమిషనర్ చల్లా ఓబులేసు

**● వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికే అప్పగించాలి ● ఇంటింటి చెత్త సేకరణలో లోపాలుంటే ఫిర్యాదు చేయాలి**





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : నదులు మన జీవనాధారమని, తాగునీరు, వ్యవసాయం, పర్యావరణ సమతుల్యతకు నదులు ఎంతో కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. నదుల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూజా సామగ్రి, ఇతర వ్యర్థాలను వేయకుండా నదుల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కమిషనర్ యస్. నాగప్ప స్ట్రీట్, సాయిబాబా నగర్, శంకర మఠం, నవాబ్ బంగ్లా, ఖండేరి, పూల బజార్, పప్పుల బజార్, గడియారం ఆసుపత్రి, వెంకటరమణ కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. అనంతరం నవాబ్ బంగ్లా సమీపంలోని తుంగభద్ర నదిని పరిశీలించి, నదీ తీరంలో ఉన్న అపరిశుభ్ర పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నదీ తీరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణలో ఏవైనా లోపాలు ఉన్నట్లయితే హెల్ప్‌లైన్ నంబర్ 7422992299కు కాల్ చేయడం ద్వారా, వాట్సాప్ సందేశం పంపడం ద్వారా లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. అంతేతప్ప ఎక్కడబడితే అక్కడ చెత్త వేయరాదని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రమణమూర్తి, డి.ఈ.ఈ. పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లోకేష్, ముర్తుజావలి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధిని విస్మరిస్తే సహించం,

**ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలి.
మున్సిపల్ ఆఫీసును ముట్టడించిన దళితులు,**










ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 20 ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధిని విస్మరిస్తే.. సహించబోమని, పార్టీలకతీతంగా ఉద్యమించి పాలకుల మెడలు వంచుతామని డా. బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి సప్పోగు తిమ్మన్న, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్ లు పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి ఆధ్వర్యంలో కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్, ఏఐకేఎంఎస్, ఎస్సీ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమితి ల నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి మునిసిపల్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున దళితులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గంటపాటు మున్సిపల్ కార్యాలయం గేటు ముందు బైఠాయించి ముట్టడించారు. పట్టణంలోని ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని నినదించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ....1996 లో రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలోని దళితులకు ఎస్సీ స్మశాన వాటిక కొరకు 7 ఎకరముల భూమి కేటాయించిందని కేటాయించి 30 ఏళ్లు గడిచినా మున్సిపల్ అధికారులు మౌళిక వసతులు కల్పించలేదన్నారు. ప్రహరి గోడ పడమర దిశలో కూలిపోయి 10 సంవత్సరములు గడుస్తున్నా పునర్నిర్మాణం చేయడంలో మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారని ఆవేదన చెందారు. స్మశాన భూమిలో ముళ్ళకంప చెట్లు పెరిగి పోవడంతో ఖననం సమయంలో దళితులు ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్య బట్టారు. స్మశాన వాటికకు గేటు నిర్మించి, ముఖ ద్వారం బోర్డుతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణం, మొక్కలు పెంపకం, నీటి సౌకర్యం, విద్యుత్ లైట్లు ఏర్పాటు, కాటి కాపరి గది, ఖననం నకు ముందు ప్రార్థన నిమిత్తం ఓపెన్ హాల్ వంటి పనులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు మేరకు తక్షణమే ప్రారంభించాలని కోరారు. డాబాబూ జగ్జీవన్ రామ్ కాలనీ ముఖ ద్వారం ను సాధారణ నిధులతో నిర్మించాలని, పాత హరిజనవాడకు నామకరణం చేసిన అంబేద్కర్ నగర్ గా బోర్డు వేయాలని, పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, దళిత యువతకు గ్రంథాలయమును ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో సోమప్ప సర్కిల్ నందు నిరవధిక దీక్షలు చేపట్టి దళితుల ఐక్యతను ప్రదర్శిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రమును అందజేశారు. దళితులు కోరిన డిమాండ్ల పరిష్కారమునకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి నిర్ణీత గడువులో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని, సుమాల రాజు, ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి గంజహళ్లి మహాదేవ్ మాదిగ, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా అధ్యక్షులు కె. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కోరిశెట్టి మాల మధుబాబు, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు మాల సత్యనారాయణ, ఎస్సీ బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకులు రుద్రాక్షల దస్తగిరి, డా. ఎర్రకోట సంకుల మహా లింగప్ప, యం.బి.యెరూషలేం చర్చి జాయింట్ సెక్రటరీ, అడ్వకేట్ మద్రి హిజికియా, మాదిగ ఉద్యోగుల సమాఖ్య తాలూకా కన్వీనర్ ఆవుల హంపయ్య, డి.వై.ఎఫ్.ఐ.అడ్డాకుల సురేష్,ఎస్సీ కాలనీ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, పెనుబడి ఇమ్మానుయేల్, వన్నెల అజయ్, కూలూరు ఇసాక్, జకరయ్య, సజీవ శాస్త్రీ, కదిరికోట రాజ్ కుమార్, అశోక్ ఆర్ట్స్,మద్రి చంద్ర, జగతాప్ జై పాల్, చిన్న, నాగరాజు, మోష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

**పీజీఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి**
**అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోగా, ప్రజలు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి, వాటి పరిష్కారంపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు.

నాణ్యమైన పరిష్కారం అందించడమే లక్ష్యం

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అధికారులు ప్రత్యేక ప్రాధాన్యతతో పరిశీలించాలన్నారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

స్పష్టమైన ఎండార్స్‌మెంట్‌లు ఇవ్వాలి

అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌లు (జవాబులు) స్పష్టంగా, సామాన్యులకు సైతం సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని జేసీ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న వినతులన్నింటినీ అత్యవసరంగా పరిష్కరించాలని, ఎలాంటి అర్జీలు మిగిలిపోకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి మరియు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలు నవశఖి నిర్మాతలు

పల్లె వెలుగు:తల్లిదండ్రులే పిల్లలకు మొదటి



ఉపాధ్యాయులు సంస్కారాన్ని కుటుంబ విలువలను బంధాలు అనుబంధాలు ఆప్యాయత ఆర్ధత ప్రేమానురాగాలు నేర్పేది
తల్లిదండ్రులే ప్రతి తల్లి తండ్రి పిల్లలతో చెప్పగలిగే అత్యంత
అద్భుతమైన మాట నువ్వు ముందు ప్రయత్నించు మేము
నీవెంట ఉంటాం.ఈ ఒక్క చిన్న వాక్యం వారికి భయం లేకుండా
ముందడుగు వేసే ధైర్యం
ఇస్తుంది పట్టుదలను ప్రేరేపిస్తుంది.అండగా అమ్మానాన్నలు ఉన్నారనే నమ్మకం పిల్లలకు రక్షణ భావాన్ని అందిస్తుంది తల్లిదండ్రులు పిల్లల్లో చిరునవ్వుల వెనుక దాగి ఉన్న ప్రతిభను మేల్కొల్పాలి.సరికొత్త ఆలోచనల సృజనను వారితోనే మొదలుపెట్టాలి.ముందడుగు వేసే చొరవను వారికి అలవాటు చేయాలి.పిల్లల్లో స్వశక్తి స్వాభిమానం
స్వయం ప్రకాశం సృజన కొత్తదనం
అందించే నిరంతర విజ్ఞానం
జిజ్ఞాస వివేకతను పెంచాలి.పిల్లలను పంజరంలో పక్షుల్లాగా పెంచకూడదు అనంత ఆకాశంలో ఎగిరే డేగలా పెంచాలి నీడన పెరిగే మొక్కలా కాదు తుఫానును ఎదురించే మహా వృక్షంలా మార్చాలి కష్టాలు వస్తే కన్నీరు పెట్టడం కాదు కనుసైగతో
వాటిని ఎదుర్కోవడం నేర్పాలి.సమర్థతతో సాగే సమస్య
పరిష్కార తత్వం నేర్పాలి నలుగురిలో ఒకరిగా మిగిలిపోవడం కాదు సమాజాన్ని నడిపించే నాయకత్వం వహించమనాలి కొత్త తరం సవాళ్ళ దీటుగా ఎదుర్కోవాలి.సాంకేతిక విప్లవాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలి.ఎ ఐ (కృత్రిమ మేధా) చేతిలో యంత్రంలా మారడం కాదు
దాన్ని శాసించే మేధస్సులుగా
పిల్లలు ఎదగాలి. పిల్లల్లో జ్ఞానం వివేకాన్ని పెంచాలి నిరంతరం నేర్చుకునే జిజ్ఞాసను నింపాలి సమకాలీన సవాళ్లను
స్థితప్రజ్ఞతతో గెలిచే నిపుణతను పెంపొందించాలి జ్ఞానానికి పదును పెడుతూ కొత్త లోకాన్ని సృష్టించాలి.యంత్రాల యుగంలోనూ మానవత్వాన్ని చాటాలి.ఆత్మవిశ్వాసమే ఆయుధంగా
గమ్యాన్ని ముద్దాడాలి ప్రతి బిడ్డ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి
చేతులు చాచి సాయం అడగడం కాదు నలుగురికి సాయం చేసే
స్థాయికి చేర్చాలి ఓటమి ఎదురైతే
కుంగిపోవడం కాదు గెలుపుకు అది తొలిమెట్టు అని చెప్పాలి ఎవరో వస్తారని ఏదో చేస్తారని వేచి చూసే గుణం వద్దు ముందడుగు
వేసే చొరవను వారికి అలవాటు చేయాలిసమాజపు చీకట్లను చూసి భయపడడం కాదు తామే ఒక వెలుగైనడవాలనినేర్పాలి.తల్లిదండ్రులు పిల్లలకుఆస్తులు అంతస్తులు ఇవ్వకపోయినా పర్వాలేదు ఆత్మవిశ్వాసము అనే
ఆయుధాన్ని ఇవ్వాలి.తల్లిదండ్రుల నీడలోనే కాదు తమ స్వసక్తితో బ్రతకడం నేర్పాలి అపుడే వారు నిజమైన మనుషులవుతారు సమాజంలో ధైర్యంగా అడుగులు వేస్తారు.భయాల చీకట్లను చీల్చే సూర్యులై సమాజానికి తేజస్సు ఇస్తారు.హిమాలయాలంతా ధైర్యంతో విశ్వాన్ని జయిస్తారు.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్యా లా కాలేజీ కరీంనగర్.

# బొలెరో వాహనంలో కలప పట్టివేత

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 20: బండి




ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం అటవీ ప్రాంతం నుండి ఒక బోలేరో వాహనంలో కలపను లోడ్ చేసుకొని వెళు తుండగా పట్టుకోవడం జరిగిందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా సోమవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రేంజర్ నాసిర్ ఝా తోపాటు మొబైల్ పార్టీ గట్టి నిర్వహిస్తుండగా నారాయణపురం గ్రామం నుండి బొలెరో వాహనంలో కలపను లోడ్ చేసుకొని వెళ్తున్నారని అందిన సమాచారం మేరకు మొబైల్ పార్టీ స్టాఫ్ నాగేంద్రయ్య, నారపురెడ్డి కుంట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కాశీం నాయక్, ఓంకారం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు బీట్ ఆఫీసర్ రాజేష్, నార్త్ బీటు మరియు ప్రొటెక్షన్ వాచర్స్ తో కలిపి అక్రమంగా బొలెరో వాహనంలో తరలిస్తున్న అక్రమ సంపదను గడివేముల మండలం పెసర వాయి గ్రామ సమీపంలో పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. బొలెరో వాహనంలో సుమారు లక్ష రూపాయలు విలువచేసే సంద్ర మరియు నానాజాతి కల్పనట్లు గుర్తించి ఆ బొలెరో వాహనాన్ని నడుపుతున్న చెందిన డ్రైవర్ పెద్దకోటలకు చెందిన నంద్యాల వీరారెడ్డిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బొలెరో వాహనం ఏపీ 39 యుహెచ్ 0990 గా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. డ్రైవర్ వీరారెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు దామగట్ల కళ్యాణ్, రైతు నగరం కు చెందిన మీసా ప్రవీణ్ కుమార్, అని ఇద్దరు వ్యక్తులు తన యొక్క వాహనాన్ని బడుగు నిమిత్తమై కర్నూలు పట్టణం వరకు చేరవేసేందుకు 25 వేల రూపాయలకు మాట్లాడుకున్నారని డ్రైవర్ తెలియజేశారని రేంజర్ పేర్కొన్నారు. బొలెరో వాహనానికి ఎస్కార్టుగా మీసా ప్రవీణ్ తో పాటు దామ గట్ల కళ్యాణ్ బుల్లెట్ వాహనంపై రాగా వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా పారిపోవడం జరిగిందని అన్నారు. సంఘటనకు సంబంధించి ముద్దాయిలు ఎవరైనా సరే వారి మీద పీడీ ఆక్టివ్ కేసు నమోదు చేసి వారిని రిమాండ్కు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. నిందితులకు ఆరు నెలల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమాన విధించబడుతుందని పేర్కొన్నారు. నిషేధిత అటవీ ప్రాంతంలోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశించి వెదురులను గాని, కలపను గాని నరికి అక్రమంగా తరలించిన యెడల అట్టివారిని వదిలే ప్రసక్తి లేదని, వారిపై పీడియాక్ టు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ చట్టాల మేరకు వారిని రిమాండ్కు తరలించే విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. వెదురుతోపాటు కలపా అక్రమ రవాణా గురించి వన్యప్రాణులకు సంబంధించి ఎవరైనా ఉచ్చులు వేసిన వాటిని చంపిన వాటి మాంసాన్ని విక్రయించిన కొనుగోలు చేసిన అట్టివారిపై అటవీ చట్టాల ప్రకారం కేసును నమోదు చేసి రిమాండ్కు పంపడంతో పాటు, శిక్షలు విధించి జైలుకు తరలించడంలో వెనుకాడబోమని రేంజర్ పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తుల కు సంబంధించి 9885509574 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం అందించే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, వారికి తగిన పారితోషికం అందజేయడం జరుగుతుందని రేంజర్ నాసిర్ ఝా పేర్కొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత రక్త గ్రూప్ పరీక్షల శిబిరం

పల్లె వెలుగు –?ప్యాపిలిప్యాపిలి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా




పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత రక్త వర్గం పరీక్షా కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. విద్యార్థులలో ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 90 మంది విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి, వారి బ్లడ్ గ్రూపులను నిర్ధారించారు.

?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే ఆరోగ్య స్పృహ కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. రక్తం శరీరానికి ప్రాణాధారమని, అత్యవసర సమయాల్లో తమ రక్త వర్గం ఏంటో తెలియకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థులు తమ బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడమే కాకుండా, భవిష్యత్తులో ప్రాణాపాయంలో ఉన్న వారికి రక్తదానం చేసి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆపద సమయంలో ఇతరులకు రక్తం ఇవ్వాలన్నా లేదా మనకు అవసరమైనప్పుడైనా రక్త వర్గంపై కచ్చితమైన అవగాహన ఉండటం ప్రాణ రక్షణతో సమానమని ఆయన వివరించారు.ఈ శిబిరంలో శ్రీ వెంకటేశ్వర ల్యాబ్ టెక్నీషియన్స్ కమల్ నాగసాయి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి నివేదికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన పాటి, అధ్యాపకులు అనంతలక్ష్మి, ముస్తాక్, వెంకటరమణ, ఓబులేసు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, మురళి మోహన్, శంకరయ్య, సురేష్, మంజునాథ్, వన్నూర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ దీవెనలతో వసతి గృహాల నిర్మాణానికి భూమి పూజ


దొర్నిపాడు జూలై 20 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోనిగోవిం దిన్నే గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా కొలువై దీవెనలు అందిస్తున్న అమ్మలగన్న అమ్మ మూల



పెద్దమ్మ దీవెనలతో భక్తుల సౌకర్యార్థం వసతి గృహాల నిర్మాణానికి మాజీ మండల అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వేద పండితులు వేదమంత్రాలు సాక్షిగభూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాల నుండే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతి మంగళ ,శుక్రవారం అమ్మవారికిపూజలునిర్వహించేందుకు వస్తుంటారు, అంతే కాకుండా అమ్మవారికి నిర్వహించే పెద్దమ్మ దేవర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు వారి సౌకర్యార్థం గృహ నిర్మాణాలు చేపట్టామని ఆయన అన్నారు నిర్మాణ కార్యక్రమానికి దాతలు సహకరించి మరిన్ని వసతి గృహాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు ,అనంతరం గ్రామ పెద్దలు మద్దిలేటి స్వామి కర్నాటి శ్రీనివాస్ రెడ్డి కర్ణం ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ అపర కాళికా స్వరూపమైన మూల పెద్దమ్మ దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి గృహ నిర్మాణానికి మాజీ మండల అధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో నిర్మాణ కార్యక్రమాలను చేపట్టమన్నారు భక్తులకొరకు దాతలు ముందుకు వచ్చి మరిన్ని వసతి గృహ నిర్మాణాలనుచేపట్టాలని వారు కోరారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యుడు తలారి శ్రీనివాసులు మాట్లాడుతూ దాతల సహకారంతో అమ్మవారి ప్రాంగణంలో రేకుల షెడ్డు నిర్మాణం భక్తులు త్రాగడానికి మినరల్ వాటర్ సౌకర్యంఏర్పాటు చేశామన్నారు, దాతలు ముందుకు వచ్చి భక్తులసౌకర్యార్థం విరాళాలు అందజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభయ్య ,ప్రసాద్ శర్మ ,అనంతశర్మ జగదీశ్వర్ రెడ్డి పందిరిల్ల వెంకటసుబ్బారెడ్డి ,కేతిరెడ్డి దశరథ రెడ్డి,శంకరయ్య మేకల వెంకటసుబ్బారెడ్డి యాసిన్ వాసు అంజి ఈడిగ మధు ఆలయ కమిటీ సభ్యులు మిద్దె శంకరయ్య ,మిద్దె చిన్నన్న ,తలారి శ్రీనివాసులు కంప మల్ల పెద్దన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలి

ఆదోని రూరల్ పల్లె వెలుగు ఆదోని మండలంలో కొన్ని గ్రామాల్లో వర్షం కురవడంతో




ఎరువుల కోసం రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇన్చార్జి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప మాట్లాడుతూ ప్రభుత్వం కేవలం ఎకరాకు ఒక బస్తా యూరియా మాత్రమే ఇస్తున్నారని దీనివలన రైతులకు చాలా ఇబ్బంది ఏర్పడుతుందన్నారు.అలాగే ఫర్టిలైజర్ షాప్స్ లో రెండు బస్తాలు ఇస్తున్న వేరే ఇతర లింకులు అంటగట్టడం వలన రైతులపై భారం పడుతుందని, దీనివలన యూరియా కొనలేకపోతున్నారన్నారు. అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ సక్రమంగా లేకపోవడంతో అక్కడ కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. కౌలు రైతులు ఎరువులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కౌలు రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఎరువులు సక్రమంగా అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు భాష, మునిస్వామి, మండల నాయకులు దస్తగిరి భాషా, హనుమంత రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి.

## కాలనీల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న సోమవారం పట్టణంలోని పలు కాలనీల్లో పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపు, మురుగునీటి ప్రవాహం, పారిశుధ్య నిర్వహణ పనులను స్వయంగా తనిఖీ చేస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.

కాలనీల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజూ సకాలంలో శుభ్రత పనులు చేపట్టాలని, డ్రైనేజీలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణ చర్యలు, చెత్త సేకరణ, కాలువల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పారిశుధ్య పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్‌వైజర్లు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌గా కళ్యాణిబాయి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్‌గా



కళ్యాణిబాయి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మున్సిపల్ కమిషనర్ బి. శేషన్నను మర్యాదపూర్వకంగా కలిసి పలు పరిపాలనా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించే దిశగా సమర్థవంతంగా పనిచేస్తానని కళ్యాణిబాయి పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానన్నారు. అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కళ్యాణిబాయికి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల, గడివేముల విద్యార్థులు.



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలంలో శ్రీ రాజరాజేశ్వరి పాఠశాల విద్యార్థి విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రతిభ పురస్కారాలకు(షైనింగ్ స్టార్స్ అవార్డు) ఎంపికైన విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డు సాధించిన మా విద్యార్థులు ఈ .లిఖిత తండ్రి రాఘవేంద్ర, నంద్యాల సంతోష్ బాబు తండ్రి సురేంద్రబాబు, ఎస్ మహమ్మద్ సోహెబ్. తండ్రి అబ్దుల్ రావూఫ్ ఈ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వము 20వేలు రూపాయల నగదు, మేమెంటో ను న్యాయశాఖ మరియు మైనారిటీ వెల్ఫేర్ మంత్రివర్యులు ఎస్ఎండి ఫరూక్ . ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ,కలెక్టర్ రాజకుమారి గనియా మరియు డీఈవో జనార్ధన్ రెడ్డి వారి చేతులమీదుగా సైనింగ్ స్టార్స్ కు బహుమతి ప్రధానం మరియు మూమంటేను అందజేయడం జరిగింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మా స్కూల్ విద్యార్థి విద్యార్థులకు ఇలాంటి బహుమతులు ఇంకా ఎన్నో అందుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాల సిబ్బంది మరియు యాజమాన్యం ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పాఠశాల తరుపున కరస్పాండెంట్ శ్రీ ఎం రామేశ్వరరావు, ఏవో రాఘవేంద్ర, శుభాబివశీదనాలు తెలిపారు.

# ఆళ్లగడ్డ ఆర్టీసీ అధికారుల నిజాయితీ



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 20 పల్లె వెలుగు ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, భద్రత ఉంటుందని ఆ సంస్థ ఉద్యోగులు రుజువు చేశారు. ఈనెల 18న ఆళ్లగడ్డ నుండి నంద్యాల వెళ్లే బస్సు (ఏపీ21 ౮ 0823)లో వెంకట విష్ణువర్ధన్ రెడ్డి అనే ప్రయాణికుడు ఎక్కారు. బస్ దిగే క్రమంలో విలువైన వస్తువులు ఉన్న బ్యాగును మర్చిపోయారు. బస్ సిబ్బంది ఎంతో నిజాయితీతో బ్యాగును డిపో సెక్యూరిటీ విభాగంలో అప్పగించగా సోమవారం బ్యాగులో ఉన్న ఆధారాల ద్వారా డిఎం సుబ్రహ్మణ్యం సదురు ప్రయాణికుడిని పిలిపించి బ్యాగును అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు.

# కీసర అభివృద్ధికి కలెక్టర్‌కు వినతుల వెల్లువ

## సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ నుంచి పలు కీలక ప్రతిపాదనలు

మేడ్చల్, జూలై 20 (పల్లె వెలుగు): కీసర



డివిజన్--1 పరిధిలోని గ్రామాల సమగ్ర అభివృద్ధి, పారిశుద్ధ కార్మికుల సంక్షేమం, విద్యార్థులు, మహిళలు, పేద కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం కీసర మండల సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ సోమవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు పలు కీలక వినతిపత్రాలు సమర్పించారు. గ్రామాల వారీగా నెలకొన్న సమస్యలను వివరించి, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని కోరారు. కీసర, అంకిరెడ్డిపల్లి, యాద్గారిపల్లి, చీర్యాల, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న 90 మందికి పైగా పారిశుద్ధ కార్మికుల జీతాల నుంచి రెండేళ్లుగా పీఎఫ్, ఈఎస్ఐ మొత్తాలు మినహాయిస్తున్నప్పటికీ వాటి వినియోగంపై సరైన అవగాహన లేదని వినతిలో పేర్కొన్నారు. కార్మికులకు వారానికి ఒకరోజు తప్పనిసరి సెలవు, గ్లౌజులు, మాస్కులు వంటి రక్షణ పరికరాలు అందించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కీసర అంగన్‌వాడి--3 కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మించాలని, రాత్రివేళల్లో పాములు, పందులు సంచరిస్తుండటంతో చిన్నారులు, గర్భిణీలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే యువత, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కీసరతో పాటు అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సంపల్లి, తిమ్మాయిపల్లి, యాద్గారిపల్లి గ్రామాల్లో ప్రభుత్వ ఆధ్వర్యంలో జిమ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్లుగా నిలిచిపోయిన కీసర గ్రామ గ్రంథాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుతో ప్రస్తుతం ఉన్న దుకాణాల వద్ద ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయడంతో పాటు రేషన్ ద్వారా వంటనూనె, కందిపప్పు, చక్కెర, గోధుమపిండి, ఉప్పు, కారంపొడి, పసుపు వంటి నిత్యావసర వస్తువులు కూడా సరఫరా చేయాలని సూచించారు. కీసర గ్రామంలోని నిరుపయోగంగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ స్థలాన్ని మినీ ఫంక్షన్ హాల్‌గా అభివృద్ధి చేసి పేద కుటుంబాలకు అందుబాటులోకి తేవాలని, ఎస్సీ మాదిగ శ్మశాన వాటికలో స్నానగదులు, వెయిటింగ్ షెడ్, విద్యుత్ దీపాలు, పచ్చదనం వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని కోరారు. మహిళలు బహిరంగంగా స్నానం చేయాల్సిన పరిస్థితి నెలకొనడం ఆందోళనకరమని పేర్కొంటూ, వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలు, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సమర్పించిన ఈ వినతులను అధికారులు సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు తుడుం శ్రీనివాస్ తెలిపారు.

# నీటి కుంటలో పడి మృతి చెందిన నాగన్న కుటుంబానికి బుగ్గన పరామర్శ

- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత
- వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: మాజీ మంత్రి భరోసా





పల్లె వెలుగు –?ప్యాపిలి ఇటీవల ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మరణించిన కురువ చిన్న నాగన్న కుటుంబాన్ని రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం పరామర్శించారు.

?నల్లమేకలపల్లె గ్రామంలో కొద్ది రోజుల క్రితం గొర్రెలను కాపాడబోయి, ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి కురువ చిన్న నాగన్న మృతి చెందిన విషయం విదితమే. ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, వారికి తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

?అధైర్యపడొద్దు.. పార్టీ అండగా ఉంటుంది!

?ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని కోరారు. బాధిత కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ అవసరం వచ్చినా తాము ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, సోమేశ్ యాదవ్, రాష్ట్ర వ్యవసాయ విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షుడు గజేంద్రనాథ్ రెడ్డి,బోరా మల్లికార్జున రెడ్డి, బోరెడ్డి రాము, కొండయ్య, ప్రేమ్ సాగర్ రెడ్డి, అలేబాదు బాలయ్య, రోసి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, అశోక్ రెడ్డి, బయ్యపురెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, దశరథ రామయ్య, రామస్వామి, శివరాజు, సుంకిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శీను, బ్రహ్మానంద రెడ్డి, కుమార్ రెడ్డి, రామకృష్ణ, జయరామిరెడ్డి, పెద్ద నాగిరెడ్డి, వెంకటేష్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుమర్రి పాఠశాల విద్యార్థిని పి. రాగనిత్యకు 'షైనింగ్ స్టార్' అవార్డు

- మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి రూ.20,000 నగదు బహుమతి
- హర్షం వ్యక్తం చేసిన హెచ్ఎం రాజశేఖర్



పల్లె వెలుగు –ప్యాపిలి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు నంద్యాల పట్టణంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో 'షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ 2025–26' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. రాగనిత్య జిల్లా స్థాయి 'షైనింగ్ స్టార్' అవార్డును అందుకుంది. పదో తరగతి పరీక్షల్లో 587 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన రాగనిత్యకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.

?కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థిని రాగనిత్య ఈ అవార్డును స్వీకరించింది. అవార్డుతో పాటు 20 వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం, మెడల్, ప్రశంసా పత్రాన్ని అతిథులు ఆమెకు అందజేశారు.

?ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవార్డులు వారిలో ఎంతో స్ఫూర్తిని, గుర్తింపును నింపుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమ తల్లిదండ్రులకు, చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.?తమ పాఠశాల విద్యార్థిని రాగనిత్య జిల్లా అధికారుల చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన అవార్డును అందుకోవడం పట్ల ఏనుగుమర్రి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు యు.ఎమ్. రాజశేఖర్ ఉపాధ్యాయ బృందం తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. రాగనిత్య కష్టపడే తత్వమే ఆమెను ఈ స్థాయికి చేర్చిందని, మిగిలిన విద్యార్థులకు ఆమె ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. విద్యార్థిని సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ రాగనిత్యకు అభినందనలు తెలిపారు.

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 157 ఫిర్యాదులు స్వీకరణ.

- ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి -- జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్.
- చట్ట పరిధిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఐపీఎస్ ప్రజల నుంచి మొత్తం 157 ఫిర్యాదులను స్వీకరించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ నిర్వహించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. చట్టపరంగా పరిష్కరించాల్సిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా ఫిర్యాదులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఒకే సమస్యపై ఫిర్యాదులు పునరావృతం కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు.

పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి సకాలంలో నివేదించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.



## ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా

# ఎదుర్కొనే ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి.

### రైతులకు నష్టం కలగకుండా, ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా సమగ్ర నివేదికలు రూపొందించాలి.

**☛అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి.**

**☛జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఎల్‌నినో ప్రభావం కారణంగా సంభవించే వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి రైతులు ఎలాంటి నష్టాలు ఎదుర్కోకుండా, వ్యవసాయ ఉత్పత్తి తగ్గకుండా, ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడకుండా అన్ని శాఖలు సమగ్ర ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, జలవనరులు, గ్రామీణ నీటి సరఫరా, ప్రణాళిక, బ్యాంకింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో మాత్రమే కాకుండా ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా మైక్రో ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా సాగు విస్తీర్ణం, రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, నీటి లభ్యత, భూసార పరిస్థితులు, పంటల నమూనాలు వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషించి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న క్రాప్ డేటాబేస్‌ను సమర్థవంతంగా వినియోగించి ప్రతి గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధిక నీటి అవసరం ఉన్న వరి, మొక్కజొన్న వంటి పంటల సాగును పరిస్థితులకు అనుగుణంగా సమీక్షించి, తక్కువ నీటితో సాగయ్యే మినుములు, కందులు, శనగలు వంటి పప్పుధాన్యాలను ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణ, బహుళ పంటల సాగు, ఫెర్టిగేషన్, నీటి పొదుపు సాంకేతికతలను రైతులకు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా చేరవేయాలని ఆదేశించారు.

ఏ విపత్తునైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు బలమైన ప్రణాళిక అవసరమని, అమలు విజయవంతం కావాలంటే ముందస్తు ప్రణాళిక అత్యంత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యానవనం, పశుసంవర్ధక, వ్యవసాయం, మత్స్య, అటవీ రంగాలన్నీ సమన్వయంతో పనిచేస్తే వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయవచ్చన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ ఖర్చుతో అమలు చేయగల నీటి సంరక్షణ చర్యలు, చెరువుల అనుసంధానం, క్యాస్కేడింగ్ విధానాలు, వర్షపు నీటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భారీ వ్యయంతో కూడిన ప్రతిపాదనల కంటే తక్షణ ఫలితాలు ఇచ్చే ఆచరణాత్మక ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు.

పంటలపై ప్రభావం పడితే పశుగ్రాసం కొరత ఏర్పడి పాల ఉత్పత్తి కూడా తగ్గే అవకాశముందని, దీనిపై పశుసంవర్ధక శాఖ ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మత్స్యశాఖ ఉత్పత్తి పెరిగినప్పటికీ నీటి లభ్యత తగ్గిన పరిస్థితుల్లో ఉత్పత్తిని నిలబెట్టే వ్యూహాలను రూపొందించాలని సూచించారు. జిల్లాలో నీటి ఎద్దడి ఎదురయ్యే గ్రామాలను గుర్తించి ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా, ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా, బోర్లు, చెరువులు, ఎస్ఎస్ ట్యాంకుల నిర్వహణపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ భూమిని ఏడాది పొడవునా సాగులో ఉంచే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు సాంకేతిక సూచనలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

రైతులకు ఆర్థిక భద్రత కల్పించడంలో బ్యాంకులు, బీమా సంస్థలు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు రుణాల పునర్వ్యవస్థీకరణ, పంటల బీమా, నష్టపరిహారం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నారు.

---

## మత, కుల విభేదాలు సృష్టించే పాఠ్యాంశాలను పాఠ్యపుస్తకాల నుండి తొలగించాలి. యు ఎస్ ఎఫ్ ఐ.

**● శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠ్యాంశాలను బోధించాలి. ● విద్యార్థి దశ నుండే రాజ్యాంగాన్ని బోధించాలి. ● యుఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో (యుఎస్ఎఫ్ఐ) ఈరోజు రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను నంద్యాల పట్టణంలోని ఓంకార్ భవన్ నందు ప్రారంభించుకోవడం జరిగింది. తరగతిలో ప్రారంభానికి ముందుగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జెండాను ఏఐకేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మార్రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి ఎంసిపిఐ (యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 46 మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ క్లాసులో రెండు రోజులపాటు కొనసాగుతాయి. ఈ క్లాసుల్లో అంతర్జాతీయ జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు అలాగే విద్యార్థి ఉద్యమాల చరిత్ర మరియు భారతదేశ చరిత్ర శాస్త్రీయ విద్య విధానం అలాగే మూఢనమ్మకాల మీద అపోహలను అలాగే విద్యార్థి నాయకుడిగా ఎదగడానికి కావలసినటువంటి పెంపొందించుకోవాల్సినటువంటి అలవాట్లు అలాగే తదితర అంశాల మీద ఈ క్లాసుల్లో బోధించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా వైజ్ఞానిక ఆలోచన అనే అంశం మీద మాడిశెట్టి అరుణ్ కుమార్ క్లాసును బోధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మరియు రాష్ట్రంలో రోజురోజుకు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించాల్సింది పోయి ప్రభుత్వాలు మత, కుల విభేదాలు సృష్టించే విధంగా పాఠ్యాంశాలను చేర్చుతూ ఈ దేశాన్ని మరియు దేశ పౌరులు అయినటువంటి విద్యార్థులను మూఢనమ్మకాల్లో ముంచేస్తున్నారు. తద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం కనుమరుగు అవ్వడమే కాకుండా వారు స్వతహాగా ఆలోచించే శక్తిని కోల్పోతున్నారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ల అవుతున్న, ప్రపంచం టెక్నాలజీలో ఎంతో ముందుకెళ్ళినా కూడా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఎంతో అత్యాధునిక సాంకేతికతను పొందిపుచ్చుకున్న కూడా భారతదేశంలో మాత్రం రోజురోజుకు అజ్ఞానం అడుగడుగునా పెరుగుతూ, విజ్ఞానం అనేటువంటి ఆలోచన మరుగున పడిపోతుంది. కాబట్టి దేశంలోని మేధావులు, నాయకులు, విజ్ఞానవంతులు, ప్రతి ఒక్కరు శాస్త్రీయ ఆలోచన విద్యా విధానాన్ని పాఠ్యాంశాలలో విద్యార్థులకు బోధించేంతవరకు కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మాదం తిరుపతి జాతీయ ఉపాధ్యక్షులు తాటికొండ రవి రాష్ట్ర కార్యదర్శి సందెపోగు ఉదయ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, అభి,మధు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఆన్‌లైన్ నమోదు చేసుకుంటేనే యూరియా.. కీసరలో 104 బస్తాలు సిద్ధం




కీసర, (పల్లె వెలుగు): వర్షాకాల సాగు పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో రైతుల అవసరాల కోసం కీసర రైతు సహకార సంఘంలో 104 యూరియా బస్తాలను అందుబాటులో ఉంచినట్లు రైతు విభాగం కీసర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పిన్నింటి కృష్ణారెడ్డి తెలిపారు. రైతులకు యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ నిల్వలను సిద్ధం చేసినట్లు చెప్పారు. యూరియా పొందాలనుకునే అర్హులైన రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆధార్ కార్డు, భూ వివరాలు తదితర అవసరమైన పత్రాలతో కీసర రైతు సహకార సంఘాన్ని సంప్రదించాలని కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా యూరియా పంపిణీ చేపడతామని, అర్హులైన ప్రతి రైతుకు ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని పిన్నింటి కృష్ణారెడ్డి తెలిపారు. అధిక ధరలకు ప్రైవేట్ దుకాణాల్లో కొనుగోలు చేయకుండా సహకార సంఘం ద్వారా ప్రభుత్వ ధరలకే యూరియా పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ముందస్తుగా ఆన్‌లైన్ నమోదు పూర్తి చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రూ. 3 కోట్ల 10 లక్షల వ్యయంతో పునః నిర్మించిన తారు రోడ్డును ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.



పల్లె వెలుగు గోస్పాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా గోస్పాడు నుండి జిల్లెళ్ల మీదుగా కామినేనిపల్లె వరకు రూ. 3 కోట్ల 10 లక్షలతో పునః నిర్మించిన తారు రోడ్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో గోస్పాడు , జిల్లెళ్ల మరియు కామినేనిపల్లె గ్రామ ప్రజల దశాబ్దాల కాలం నాటి రవాణా ఇబ్బందులు తొలగిపోయాయన్నారు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా ధ్వంసమై, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారని . ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన కూటమి ప్రభుత్వం.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు . ఇందులో భాగంగానే, రూ. 3 కోట్ల 10 లక్షల వ్యయంతో గోస్పాడు నుండి జిల్లెళ్ల మీదుగా కామినేనిపల్లె వరకు ఈ తారు రోడ్డు పునః నిర్మాణం జరిగిందన్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి సీసీ రోడ్డు సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు . నంద్యాల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లెళ్ల సదాశివరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎం కృష్ణాపురం బాలీశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యాలూరు గంగుల వెంకటరెడ్డి , జూలపల్లె ఓబుల్ రెడ్డి, గోస్పాడు విశ్వనాథ్ రెడ్డి, ఫరూక్ హుస్సేన్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల, హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్: జైలుకు తరలింపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలో సంచలనం సృష్టించిన హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడైన (ూ1) సందేపోగు కృష్ణ ప్రసాద్ అలియాస్ చిన్నిని కర్నూలు త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కేసు వివరాల్లోకి వెళితే:

మే 12, 2026న అర్ధరాత్రి దాటిన తర్వాత (సుమారు 01:10 గంటల సమయంలో) శ్రీరామ్ నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ సమీపంలో ఒక దారుణం చోటుచేసుకుంది. అదే ప్రాంతానికి చెందిన మాసపోగు సునీల్ కుమార్ (35) అనే వ్యక్తిపై నిందితుడైన సందేపోగు కృష్ణ ప్రసాద్, అతని స్నేహితులు శేఖర్, తులసి రామ్ మరియు మరొకరు కలిసి కత్తి, రాడ్, రాళ్లతో దాడి చేసి చంపడానికి ప్రయత్నించారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు (జతీ.చీశీ. 135/2026 ఖ/o 109(1), 118(2), 126(2) =/ఔ 3(5) దీచీూ) నమోదైంది.

పోలీసుల వేట – నిందితుడి లొంగిబాటు:

ఈ కేసులో ఇప్పటికే ూ2, ూ3 నిందితులను మే 13నే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ూ1 మరియు ూ4 ల కోసం కర్నూలు ఎస్పీ (శ్రా), కర్నూలు ఎస్డీపీఓ (ూణూూ) ల పర్యవేక్షణలో త్రీ టౌన్ సీఐ పి. శేషయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి.

కాగా, పోలీసుల నిఘా తీవ్రమవ్వడంతో ప్రధాన నిందితుడు సందేపోగు కృష్ణ ప్రసాద్ (46) సోమవారం (జూలై 20, 2026న) కర్నూలు వీఆర్వో (ఎూ) ఎదుట లొంగిపోయాడు. వీఆర్వో నిందితుడిని తీసుకొచ్చి త్రీ టౌన్ సీఐ ముందు హాజరుపరచగా, పోలీసులు అతనిని విచారించి అధికారికంగా అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని గౌరవనీయ పీజేసీజే (ూజీజజీ) కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించడంతో అతనిని కర్నూలు జిల్లా జైలుకు తరలించారు.

ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడు (ూ4) కోసం సీఐ పి. శేషయ్య నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com

# షైనింగ్ స్టార్స్‌లో మెరిసిన రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని బండి గౌరీ.

రుద్రవరం. పల్లె వెలుగు : నంద్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "షైనింగ్ స్టార్స్ --(" కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్, రుద్రవరంకు చెందిన ప్రతిభావంతురాలు బండి గౌరీ ఘనంగా సత్కారం అందుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ ఎం.డి. ఫరూఖ్ జిల్లా




కలెక్టర్ రాజకుమారి గణియా బండి గౌరీకి రూ.20,000/- ల నగదు ప్రోత్సాహక చెక్కు ప్రశంసా పత్రం మరియు షీల్డ్ ను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు కూడా పాల్గొని తమ కుమార్తె సాధించిన విజయానికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మరియు వైస్ ప్రిన్సిపాల్ రజని పాల్గొని బండి గౌరీని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ విద్యార్థులను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే ఈ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్, రుద్రవరం విద్యార్థిని బండి గౌరి సాధించిన ఈ ఘన విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు నంద్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిలకలూరులో దేవాలయ భూములు కౌలుకు వేలాలు ...



రుద్రవరం.పల్లె వెలుగు : మండల పరిధిలోని చిలకలూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానములకు సంబంధించిన దేవాలయ మాన్యం భూములకు ఆళ్లగడ్డ గ్రూపు దేవస్థానములు 1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాయి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కౌలుకు బహిరంగ వేలంపాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలలో 38.99 ఎకరముల దేవాలయ మాన్యం భూములకు వేలం నిర్వహించగా రూ. 5.78,000 ల ఆదాయం సమకూరింది. గత ఏడాది నిర్వహించిన వేలం పాటల కన్నా ఈ ఏడాది దాదాపు 52 ఆదాయం తగ్గిందని, వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయంతో ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేయడం జరుగుతుందని, ముందుగా ఆలయాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. ఈ వేలం పాటలలో గ్రామ రైతులు పాల్గొనగా ఎస్సై జయప్ప ఆధ్వర్యంలో ఏఎస్ఐ భూపాల్ రెడ్డి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# పేకాట శిబిరం పై దాడి : ఆరు మంది అరెస్ట్

**రూ..16,200 నగదు...7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం నందిపల్లె గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరు మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నందిపల్లె సమీపాన పంట పొలంలోని వేప చెట్టు కింద అందర్ బహార్ పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు శిబిరంపై దాడి చేసామన్నారు.నూతక్కి గురు బ్రహ్మీ ఆచారి (తిమ్మాపురం) కాకి అంజి (గోవిందపల్లె)తురక వెంకటేశ్వర్లు,(మహానంది) ఎరుకలి పిచ్చయ్య (గోవింద పల్లె)మేంద్ర గుత్తి సుధాకర్ ( గాజులపల్లె) నల్లబోతుల నాగన్న(పొన్నపురం కాలనీ)ఆరు మంది వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.16,200 నగదు, ఏడు ద్విచక్ర వాహనాలు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.తొమ్మిది మంది సురేష్, సుబ్బారాయుడు, శ్రీహరి, కరెంట్ శివ, బోయ శివ, విజయ సింహ రెడ్డి, ప్రవీణ్, బంగారయ్య మద్దిలేటి అనే వ్యక్తులు పారిపోయినట్లు వెల్లడించారు. త్వరలో వారిని కూడా అదుపులోకి తీసుకుంటామన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మండలంలో ఎక్కడైనా పేకాడుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. మండల పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, జూదం, కోడి పందాలు వంటివి నిర్వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

# కర్నూలు సి. క్యాంపు రైతు బజార్‌లో పొదుపు లక్ష్మి గ్రూపుల మహిళలకు కూరగాయల విక్రయానికి స్టాల్స్ కేటాయించాలని డిమాండ్...

- ప్రజా చైతన్య పార్టీ నాయకుల సమక్షంలో మహిళలు కలెక్టరేట్ ముందు ధర్నా...
- జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ...
- ప్రజా చైతన్య పార్టీ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు మండలం మిలిటరీ కాలనీకి చెందిన సుమారు 14 పొదుపు లక్ష్మి గ్రూపుల మహిళలు సి. క్యాంపు రైతు బజార్‌లో తమకు కూడా కూరగాయల విక్రయానికి అవకాశం కల్పించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. గత 30 సంవత్సరాలుగా కొద్ది గ్రూపులకే స్టాల్స్ కేటాయిస్తున్నారని, అర్హులైన కొత్త గ్రూపులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1997 నుంచి కొనసాగుతున్న తమ గ్రూపులకు జీవనోపాధి కోసం రైతు బజార్‌లో స్టాల్స్ అవసరమని మహిళలు తెలిపారు. గత నెల 22న కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయగా ప్రస్తుతం ఖాళీలు లేవని, విస్తరణ తర్వాత అవకాశం కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే గ్రూపులకు శాశ్వతంగా స్టాల్స్ ఇవ్వకుండా మూడు లేదా ఐదు సంవత్సరాల చొప్పున మార్పిడి స్టాల్స్ కేటాయించాలని మహిళలు డిమాండ్




విధానం అమలు చేస్తే అన్ని గ్రూపులకు సమాన అవకాశాలు లభిస్తాయని జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. ఈ అంశాన్ని పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాల్స్ పొందిన కొందరు సభ్యులు స్వయంగా వ్యాపారం చేయకుండా ఇతరులకు అప్పగిస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుని అర్హులైన కొత్త పొదుపు లక్ష్మి గ్రూపులకు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా చైతన్య పార్టీ తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ, పేద మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. సమస్య పరిష్కారం కాకపోతే రైతు బజార్ ఎదుట శాంతియుత ధర్నా నిర్వహించి, అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు.

## కర్నూలు రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం:

# లారీ-కంటైనర్ ఢీకొని 12 మూగజీవాలు మృతి

- మరో 35 గొర్రెలు, మేకలకు తీవ్ర గాయాలు
- నిర్లక్ష్యంగా దూసుకొచ్చిన కంటైనర్ వల్లే ప్రమాదం
- పెద్దటేకూరు బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగర శివార్లలోని రింగ్ రోడ్డుపై సోమవారం మధ్యాహ్నం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన కంటైనర్ లారీ, ఆగి ఉన్న మరో వాహనాన్ని ఢీకొట్టి గొర్రెల మందపైకి దూసుకెళ్లడంతో 8 గొర్రెలు, 4 మేకలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనలో మరో 35 మూగజీవాలు తీవ్రంగా గాయపడ్డాయి.

ఘటన వివరాల్లోకి వెళితే:
కర్నూలు రూరల్ పరిధిలోని పెద్దటేకూరు గ్రామానికి చెందిన బీసుపల్లితో పాటు మరో ఇద్దరు గొర్రెల కాపరులు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట (1:00) సమయంలో కిమ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖమీం) ఆసుపత్రి సమీపంలో తమ గొర్రెల మందతో రింగ్ రోడ్డు దాటుతున్నారు.



మూగజీవాలు రోడ్డు దాటుతుండటాన్ని గమనించిన ఒక ఐషర్ వాహనం డ్రైవర్ తన బండిని రోడ్డు పక్కన ఆపాడు.
అదే సమయంలో నన్నూరు టోల్ గేట్ వైపు నుంచి కర్నూలు వైపు వస్తున్న ఏపీ 13ఆ 9569 నెంబర్ గల కంటైనర్ లారీ డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డుపై ఆగి ఉన్న ఐషర్ వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ప్రమాద తీవ్రతకు ఆ రెండు వాహనాలు ఒక్కసారిగా రోడ్డు దాటుతున్న గొర్రెల మందపైకి దూసుకెళ్లాయి.

భారీగా ప్రాణనష్టం:
ఈ ప్రమాదంలో వాహనాల కింద పడి నలిగిపోయి బీసుపల్లి మరియు ఇతర కాపరులకు చెందిన 8 గొర్రెలు, 4 మేకలు ప్రాణాలు కోల్పోయాయి. వీటితో పాటు 29 గొర్రెలు, 6 మేకలు తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయాయి. ఒకేసారి ఇన్ని మూగజీవాలు మృత్యువాత పడటంతో బాధితులు రోదించిన తీరు స్థానికులను కలచివేసింది.
ప్రమాదంపై పెద్దటేకూరు గ్రామానికి చెందిన బాధితుడు బీసుపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కంటైనర్ డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు: అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా

**పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు పోటెత్తిన అర్జీలు (130 ఫిర్యాదులు నమోదు)**
**ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో అర్జీల స్వీకరణ**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే విచారణ జరిపి, చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా హామీ ఇచ్చారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గల ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి బాధితులు తరలివచ్చారు. ఈ రోజు మొత్తం 130 ఫిర్యాదులు నమోదయ్యాయి. అడిషనల్ ఎస్పీ బాధితులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రధాన ఫిర్యాదుల వివరాలు:
మందుల వ్యాపారంలో మోసం: కర్నూలు కొత్తపేటకు చెందిన రాజు అనే వ్యాపారి ఫిర్యాదు చేస్తూ.. గాయత్రి ఎస్టేట్‌కు చెందిన ఒక మెడికల్ షాప్ యజమాని తమ మెడికల్ ఏజెన్సీ నుండి మందులు కొనుగోలు చేసి, వీటికి సంబంధించిన డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పేర్కొన్నారు.
సాక్షులకు బెదిరింపులు - ప్రాణరక్షణ కల్పించాలి: కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన ఒక మహిళ హాజరై.. కోర్టు విచారణలో ఉన్న ముగ్గురు సాక్షులను తన అల్లుడు రాజేష్ కుమార్ రెడ్డి (మాధవి నగర్) బెదిరిస్తున్నాడని, తమకు ప్రాణరక్షణ కల్పించాలని వేడుకున్నారు.
పొలం గొడవలు: దేవనకొండ మండలం నల్లచెల్లిమల గ్రామానికి చెందిన ప్రమీల అనే మహిళ.. తన పొలంలో తనపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.
వృద్ధురాలి ఆవేదన: కర్నూలు నాగప్ప వీధికి చెందిన ఈశ్వరమ్మ అనే వృద్ధురాలు.. తన కొడుకు, కోడలు తనను సరిగ్గా చూసుకోవడం లేదని, కనీసం అన్నం కూడా పెట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని కన్నీరు పెట్టుకున్నారు.
బియ్యం దొంగతనం - పస్తులుంటున్న కుటుంబం: సి. బెలగల్ మండలం ముడుమాల గ్రామానికి చెందిన జయమ్మ అనే బాధితురాలు.. తన ఇంట్లో ఉన్న ఏడు సంచుల వరి బియ్యాన్ని ఎవరో ఎత్తుకెళ్లారని, దీనివల్ల తాను, తన పిల్లలు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దొంగతనం చేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. త్వరితగతిన కేసుల పరిష్కారం: ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా గారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ గ్రీవెన్స్ సెల్‌లో వచ్చిన అర్జీలను వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు పంపి, చట్టప్రకారం త్వరితగతిన దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిఐలు శివశంకర్, శ్రీ రామాంజులు, మస్తాన్ వలి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ పట్టణ ఎస్ఐగా రామకృష్ణారెడ్డి బాధ్యతలు

ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 20 పల్లె వెలుగు
ఆళ్లగడ్డ అర్బన్ ఎస్సైగా రామకృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు.
పట్టణ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డి గతంలో ఆళ్లగడ్డ పట్టణ రూరల్ హెడ్ కానిస్టేబుల్ గా, అనంతరం ఏ ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టి ఉయ్యాలవాడ, సంజామల తదితర ప్రాంతాలలో పనిచేశారు అనంతరం ఎస్ఐగా ప్రమోషన్ పొంది ఆళ్లగడ్డ అర్బన్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. పట్టణ సీఐ నాగరాజారావును మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై రామకృష్ణారెడ్డి ఆళ్లగడ్డ కోయిలకుంట్ల బనగానపల్లె నంద్యాల ప్రాంతంలో పనిచేసిన అనుభవంతో సౌమ్యుడుగా పై అధికారుల చేత ప్రశంసలు అందుకున్నారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డి పట్టణ ప్రజలు పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.



# దొర్నిపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎద్దుల అఖిల్ ప్రకాష్ కు షైనింగ్ స్టార్ అవార్డు

- షైనింగ్ స్టార్స్ లో మెరిసిన దొర్నిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి అఖిల్ ప్రకాష్
- మంత్రి ఎన్ ఎం డి ఎన్ఎండి ఫరూక్
- జిల్లా కలెక్టర్ రాజకుమారి
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చేతుల మీదుగాఎద్దుల అఖిల్ ప్రకాష్ కు అవార్డు అందజేతలి

ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 20 పల్లె వెలుగు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన దోర్నిపాడు జడ్పీ హైస్కూల్ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎద్దుల అఖిల్ ప్రకాష్ అనే విద్యార్థికి సోమవారం నంద్యాలలోని ఏ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ జిల్లా కలెక్టర్



రాజకుమారి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, షైనింగ్ స్టార్ అవార్డును అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించిన అఖిల్ ప్రకాష్ ను రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ జిల్లా కలెక్టర్ రాజకుమారి ప్రత్యేకంగా అభినందించారు. ఆళ్లగడ్డ మండల తహసీల్దార్ గా పనిచేస్తున్న జ్యోతి రత్నకుమారి కుమారుడు అయిన అఖిల్ ప్రకాష్ పలువురు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా పరిషత్ హై స్కూల్ కు మంచి పేరు సాధించిన హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు జిల్లాకే గర్వకారణంగా నిలిచారని వక్తలు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన రెడ్డి తదితరులు అభినందించారు.

# పెసర వాయి గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు గడివేముల ఎస్ ఐ ,సి .సి .నాగార్జున రెడ్డి సూచనలు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా

గడివేముల మండలం ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయి గ్రామంలో గడివేముల ఎస్సై సి.సి .నాగార్జున రెడ్డి తన బృందంతో సోమవారం రాత్రి గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు తెలియజేశారు, గ్రామంలో ఎలాంటి అసాఫిక కార్యకలాపాలకు దుర్గ ఉండాలని, కొత్త వ్యక్తులు మరియు అక్రమ మద్యం కార్యక్రమాల గురించి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో రైతులకు సంబంధించిన విద్యుత్ కాపర్ మోటర్లు వైర్లు చోరీ గురించి పలు సూచనలు తెలుపుతూ మధ్యాహ్న సమయంలో కొత్త వ్యక్తులు గ్రామ సంచరిస్తూ ఏ విధంగా చోరీ అవుతున్నాయి వాటిపైన ప్రత్యేకంగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతులతో పాటు ప్రజలతో వివరించారు , గ్రామంలో జరుగుతున్న కార్యకలాపాల గురించి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు వారికి తగు సమాచారం ఇస్తే తన సిబ్బందితో పర్యవేక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో ఆయన పలు సలహాలు తెలియజేశారు, గ్రామంలో ఎక్కడ దొంగతనాలకు మరియు అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా చూడాలని సమావేశంలో గ్రామ ప్రజలతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారికి వివరించారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# మత, కుల విభేదాలు సృష్టించే పాఠ్యాంశాలను పాఠ్యపుస్తకాల నుండి తొలగించాలి

- శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించే పాఠ్యాంశాలను బోధించాలి,
- విద్యార్థి దశ నుండే రాజ్యాంగాన్ని బోధించాలి,
- యుఎస్ఎఫ్ఐ జాతీయ సలహాదారులు మాడిశెట్టి అరుణ్ కుమార్,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 20 భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో (యుఎస్ఎఫ్ఐ) ఈరోజు రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను నంద్యాల పట్టణంలోని ఓంకార్ భవన్ నందు ప్రారంభించుకోవడం జరిగింది. తరగతిలో ప్రారంభానికి ముందుగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జెండాను ఏఐకేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మార్రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి ఎంసిపిఐ (యు) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపు 46 మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ క్లాసులో రెండు రోజులపాటు కొనసాగుతాయి. ఈ క్లాసుల్లో అంతర్జాతీయ జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పరిస్థితులు అలాగే విద్యార్థి ఉద్యమాల చరిత్ర మరియు భారతదేశ చరిత్ర శాస్త్రీయ విద్య విధానం





అలాగే మూఢనమ్మకాల మీద అపోహలను అలాగే విద్యార్థి నాయకుడిగా ఎదగడానికి
క ా వ ల స ి న ట ు వ ం ట ి
పెంపొందించుకోవాల్సినటువంటి అలవాట్లు అలాగే తదితర అంశాల మీద ఈ క్లాసుల్లో బోధించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వైజ్ఞానిక ఆలోచన అనే
అంశం మీద మాడిశెట్టి అరుణ్ కుమార్ గారు క్లాసును బోధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మరియు రాష్ట్రంలో రోజురోజుకు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించాల్సింది పోయి ప్రభుత్వాలు మత, కుల విభేదాలు సృష్టించే విధంగా పాఠ్యాంశాలను చేర్చుతూ ఈ దేశాన్ని మరియు దేశ పౌరులు అయినటువంటి విద్యార్థులను మూఢనమ్మకాల్లో ముంచేస్తున్నారు, తద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం కనుమరుగు అవ్వడమే కాకుండా వారు స్వతహాగా ఆలోచించే శక్తిని కో ల్ పో త ు న్నా ర ు . స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ల అవుతున్న, ప్రపంచం టెక్నాలజీలో ఎంతో ముందుకెళ్ళినా కూడా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఎంతో అత్యాదునిక సాంకేతికతను పొందిపుచ్చుకున్న కూడా భారతదేశంలో మాత్రం రోజురోజుకు అజ్ఞానం
అడుగడుగునా పెరుగుతూ, విజ్ఞానం అనేటువంటి ఆలోచన మరుగున పడిపోతుంది. కాబట్టి దేశంలోని మేధావులు, నాయకులు, విజ్ఞానవంతులు, ప్రతి ఒక్కరు శాస్త్రీయ ఆలోచన విద్యా విధానాన్ని పాఠ్యాంశాలలో విద్యార్థులకు బోధించేంతవరకు కృషి చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మాదం తిరుపతి జాతీయ ఉపాధ్యక్షులు తాటికొండ రవి రాష్ట్ర కార్యదర్శి సందెపోగు ఉదయ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, అభి,మధు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# అక్రమాల మీసాల మద్దిలేటి పై చర్యలు తీసుకోవాలి

- సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మద్దిలేటి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : శ్రీశైలం ప్రాజెక్టు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మీసాల మద్దిలేటి పై చర్యలు తీసుకోవాలని బాధితుడు బొగ్గుల నాగరాజు అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మద్దిలేటి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.



అర్జీ రశీదు
PGRS - Collectorate Monday Kurnool

| | | | |
|---|---|---|---|
| Grievance No | KUR202607206027 | అర్జీ నమోదు తేది | 20-07-2026 |
| అర్జీ విభాగము | Revenue (Ccla)-->Complaints On Revenue Officers->Rude Behavior Towards Citizens | | |
| పేరు | BOGGULA NAGA RAJU | ఫోను | 9963039571 |
| జిల్లా | Kurnool | మండలము | Kurnool |
| సచివాలయము | PEDDAPADU-(U), 11390629 | ప్రస్తుత నివాసం | 1_34, 1_34, LODDIPALLE-(R), 11390797, Orvkal, Kurnool |
| పరిష్కరించు అధికారి | Tahsildar, Kallur | | |
| గడువు | 60 Day(s) | పరిష్కరించు గడువు తేది | 18-09-2026 |
| ఎస్కలేషన్ అధికారి | Grievance Cell, Collectorate, Kurnool | | |

ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కల్లూరు మండలంలోని సర్వే నెంబర్ 70/2బి లో తన తల్లి మరియమ్మ పేరు మీద ఎకరా భూమి ఉందని అన్నారు. ఈ భూమిలో గత కొన్నేళ్లుగా వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే మామిడి, జామ, నిమ్మ, బత్తాయి, కొబ్బరి మొక్కలు నాటామని చెప్పారు. అయితే ఇదే భూమిపై మీసాల మద్దిలేటి నకిలీ పత్రాలు సృష్టించుకొని దౌర్జన్యంగా మొక్కలను ధ్వంసం చేశాడని ఆరోపించారు. ఈ ఘటనపై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోర్జరీ సంతకాలతో నకిలీ పత్రాలు సృష్టించుకున్న మద్దిలేటి పై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ పట్టాలు పుట్టించడంలో, దొంగ పాసుబుక్కులు తయారు చేయడంపై మద్దిలేటి పై గతంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఇదే కర్నూలు నగరానికి చెందిన తిరుపతయ్య అనే వ్యక్తి వద్ద ఏడు లక్షలు తీసుకొని జర్నలిస్ట్ కాలనీలో స్థలాలు ఇప్పిస్తానని చెప్పి దొంగ పట్టాలు చేతిలో పెట్టాడని తెలిపారు. అవి నకిలీ పట్టాలని తెలుసుకున్న తిరుపతయ్య చివరకు కోర్టు నాశ్రయించారని, దీంతో న్యాయస్థానం మద్దిలేటి జీతం నుంచి నెల నెల 10,000 రికవరీ పెట్టించిందని వెల్లడించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మద్దిలేటి అక్రమాలు కొల్లలుగా ఉన్నాయని అన్నారు. ఇకనైనా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపించి అతనిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ శాఖలో మల్టీపర్పస్ ఎక్సెన్షన్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించండి

నంద్యాల ప్రతినిధి. జూలై 20 . (పల్లె వెలుగు ):రాష్ట్రంలో పనిచేస్తున్న మల్టీపర్పస్ ఎక్సెన్షన్ ఆఫీసర్స్ గత 12 సంవత్సరాల నుంచి పనిచేయుచున్నాము. అయితే ఆ రోజు నుంచి



ఈరోజు వరకు 12000 జీతం మరియు 3000 ఇన్సెంటివ్ మాత్రమే మాకు ఇస్తున్నారు.ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా మా యొక్క జీతాలు పెంచి ఇవ్వమని గత 12 సంవత్సరాల నుండి ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ ఉన్నాం. అయితే నేటికీ మా యొక్క సమస్యకు పరిష్కారం చూపలేదు ప్రస్తుతం ఈ ఐదు నెలల జీతాలు లేకపోవడం వల్ల మా కుటుంబాల పోషణ చాలా ఇబ్బందిగా ఉన్నది నిని నంద్యాల జిల్లా మల్టీపర్పస్ ఎక్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నారు.గత్యంతరం లేని పరిస్థితులలో మాత్రమే మేము ప్రభుత్వం దృష్టికి మా జీతం పెంపుదల ఉద్యోగ భద్రత మరియు తదితర డిమాండ్లతో తమరి వద్దకి తీసుకురావడం జరుగుతున్నది, నేటికైనా మా యొక్క రెన్యువల్ విషయం మరియు జీతాలు పెంపు మాకు సహకరించ గలరని సవినయంగా కోరుచున్నాము.ప్రభుత్వం ముందు మా డిమాండ్లను ఈ విధంగా ఉంచడం జరిగింది.జీతాలు పెంచాలి ఄ సమాన పనికి సమాన వేతనం కింద 35,000/- తక్షణమే అమలు చేయాలి.శాశ్వత ఉద్యోగ భద్రత,నాన్ శంక్షన్ పోస్ట్ నుండి శాక్షన్ పోస్ట్ కి కన్వర్ట్ చేయాలి,హెల్త్ కార్డు లు సదుపాయం కల్పించాలి.ప్రమాద బీమా, విధి నిర్వహణలో మరణించినచో ఎక్సగ్రాసియా సదుపాయం కల్పించాలి.మహిళ ఉద్యోగినిలకు చైల్డ్ కేర్ లీవ్స్ మంజూరు చేయాలి.నంద్యాల జిల్లా మల్టీపర్పస్ ఎక్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితు రాలికి అండగా ఉంటాం

## రూ;1,00,000/- లు సాయం అందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



విజయవాడ బ్యూరో చీఫ్ ప్ జూలై 20 పల్లె వెలుగు అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితురాలికి రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆర్థిక సాయం అందించారు. రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ గ్రామంలో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సదరు ప్రమాదంలో మర్రి ఎర్రయమ్మ, సాంబమూర్తిల కు చెందిన గృహం కాలి బూడిదయ్యింది. సర్వస్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితురాలికి ఆమె రూ; 1,00,000/-లక్ష ఆర్థిక సాయం అందించారు. నిత్యవసర సరుకులు అందించారు. నిరాశ్రయులైన బాధితురాలికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట ఏపీఐఐసీ డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, గణజాల తాతారావు, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, ఎర్రంశెట్టి రత్నకుమారి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ యార్డు నూతన సెక్రెటరీ కృష్ణ నాయక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన సెక్రెటరీగా (ఓడి) ఈరోజు బాధ్యతలు స్వీకరించిన కృష్ణ నాయక్ నంద్యాల మంత్రి గారి క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ బేటిలో వారితోపాటు నంద్యాల మార్కెట్ యాడ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఉన్నారు . ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గారు నూతన సెక్రెటరీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు క ్ ల గ ్ క ్ ు ం డా సేవలందించాలని, యార్డు అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. మంత్రి ఫరూక్ గారి ఆదేశాల మేరకు రైతు సంక్షేమమే ధ్యేయంగా, మార్కెట్ యార్డు ప్రగతికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా కృష్ణ నాయక్ తెలిపారు .




# మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ యార్డు నంద్యాల మున్సిపల్ ఎన్నికలపై మంత్రి ఫరూక్ తో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోతురాజు రవికుమార్ కీలక చర్చలు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్ , మరియు గొర్రెల మేకల సంఘం చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా వారు మంత్రి ఫరూక్ కి పుష్పగుచ్చాలు అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ ఎన్నికలపై చర్చ: ఈ మర్యాదపూర్వక భేటీ అనంతరం, వారు నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు రాబోయే నంద్యాల మున్సిపాలిటీ ఎన్నికల వ్యూహాలపై మంత్రి ఫరూక్ గారితో సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలు, సమన్వయం తదితర అంశాలపై మంత్రి ఫరూక్ వారికి పలు సూచనలు చేశారు.